




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 20, నవంబర్ 2024 | 16 పేజీలు


# వరంగల్ సభ సాక్షిగా

# రేవంత్ మాస్ వార్నింగ్





8 లో..



- అభివృద్ధిని అడ్డుకుంటే జైలుకే..
- హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తాం
- వరంగల్ నగరానికి గొప్ప చరిత్ర ఉంది..
- వరంగల్ అభివృద్ధి చెందితే ఉత్తర తెలంగాణ రూపురేఖలే మారతాయ్
- అదానీ, అంబానీలను తలదన్నేలా మహిళలను ఉత్తమ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం..
- ఆఖరి శ్వాస ఉన్నంతవరకు రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా..
- హనుమకొండలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటే ఎంతటివారినైనా జైలుకు పంపక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ సభ సాక్షిగా హెచ్చరించారు. వరంగల్ నగరాన్ని హైదరాబాద్‌కు దీటుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధి చెందితే ఉత్తర తెలంగాణ రూపురేఖలే మారుతాయని తెలిపారు. మంగళవారం సాయంత్రం హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలకు ముఖ్య మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదట ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు.

## నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి



2లో..

**హన్మకొండ బ్యూరో , ప్రభాత వార్త:** రాష్ట్రంలో మత్తు పదార్థాల కట్టడికోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలల్లో భాగంగా వరంగల్ నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌరవనీయులు ఎ. రేవంత్ రెడ్డి గారు కాళోజి కళాక్షేత్రం ప్రాంగణంలో వర్చువల్ విధానంతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా నార్కోటిక్ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్య, శాంతిభద్రతల అదనపు మహేష్ భగవత్, ఎస్పీ సాయి చైతన్య ముఖ్యమంత్రి గారికి పుష్పాగుచ్చాలను అందజేశారు.




2 లో..

## ఎస్‌బిఐ బ్యాంకులో భారీ చోరీ..

- రూ.7 కోట్ల విలువైన బంగారం అపహరణ
- బ్యాంకు వెనుక వైపున ఉన్న కిటికీని గ్యాస్ కట్టర్ సాయంతో తొలగించి లోపలికి చొరబడిన దొంగలు

**రాయపర్తి, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలో భారీ చోరీ జరిగింది. ఎస్‌బీఐ బ్యాంకులోని లాకర్‌లో రూ.7 కోట్ల విలువైన బంగారం అపహరణకు గురైంది. దీంతో బ్యాంకు సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంకులో ఈ భారీ దొంగతనం జరిగింది. గ్యాస్ కట్టర్ సాయం బ్యాంకు కిటికీలను కట్ చేసి లోపలికి చొరబడిన దొంగలు లాకర్‌లోని బంగారన్ని ఎత్తుకెళ్లిపోయారు. లాకర్లలో భద్రపరిచిన సుమారు 10 కిలోల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం...

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం









## పంచాయతీరాజ్ శ్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**హన్మకొండ బ్యూరో ప్రభాత వార్త, నవంబరు 19:** మహిళల అభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను అత్యుత్తమ వ్యాపారం వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. మహిళల సంక్షేమంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ సత్యాన్ని గమనించే రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్ద పీఠ వేస్తున్నదని తెలిపారు. మహిళలు అనేక రంగాల్లో అత్యుత్తమంగా రాణిస్తూ మంచి పేరు తీసుకొచ్చుతున్నారని, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే బాధ్యతలను కూడా మహిళలకు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా దాదాపు 100 బస్సులను మహిళలు నిర్వహించుకునేలా అప్పగిస్తామని తెలిపారు. ఒక ఉద్యమంలో మహిళలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని చెప్పారు.

### కాళోజి కలెక్షేత్రం ప్రారంభంలో పాల్గొనడం ఆనందంగా ఉంది..

### ఆయన స్ఫూర్తి ప్రదాత మంత్రి జూపల్లి కృష్ణారావు

వరంగల్లో కాళోజి కళాక్షేత్రం ప్రారంభంలో తను పాల్గొనడం గొప్ప ఆనందం ఇస్తున్నదని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కాళోజి గొప్ప స్ఫూర్తి ప్రదాత అని, ఆలోచించి చూపిన బాట అనుసరణీయమని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీటవేస్తున్నదని చెప్పారు. అలాగే ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసి చేతికి చిప్ప అప్పగించారని మండిపడ్డారు. ఒక అబద్ధాన్ని 10 సార్లు చెబితే అది నిజం అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని విష ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

### సమగ్ర సర్వేలో ప్రజలంతా భాగస్వామిలు కావాలి..

### రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశానికే దిక్సూచిగా నిలుస్తున్న కుల గణన ఇంటింటా సమగ్ర సర్వేలో ప్రజలంతా బాగా స్వాములు కావాలని పేర్కొన్నారు. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని సూచించారు. కాళోజీ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించి ప్రారంభించుకున్నామని, ప్రజా పాలన కింద ఏర్పడిన ప్రభుత్వం మనం మనమంతా అనే విధంగా ఏర్పడిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ను గుర్తు చేసుకుంటూ మహిళలంతా ఉచిత ఆర్టీసీ బస్సు ద్వారా 110 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని, 3720 కోట్ల మేర డబ్బులు ఆదా అయ్యాయాన్ని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కుల సర్వే లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.. ఎవరైనా ఇంకా సర్వే లో పాల్గొనని వారు ఉంటే సర్వేలో పాల్గొనేలా చెయ్యాలని కోరారు.

### మూసి పునర్జీవనం అడ్డుకుంటే పుట్టగతులు ఉండవు..

### ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం మూసి నిర్వాసితులకు గొప్ప జీవన విధానం అందించేందుకు గాను మూసి పునర్జీవనానికి శ్రీకరం చుట్టిందని ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మూసి పునర్జీవనాన్ని బిజెపి, టిఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని, వారికి పుట్టగతులు ఉండవని మండిపడ్డారు. ప్రజలు అలాగే ఇబ్బందుల మధ్య జీవించాలని టిఆర్ఎస్, బిజెపి నేతలు అనుకుంటున్నారని ఎవరెన్ని కుట్రలు చేసినా మూసి పునర్జీవనం ఆగిపోదని ఈ విషయంలో ముఖ్యమంత్రి పట్టుదాలతో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఇది ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న అంశం అని వారికి మెరుగైన జీవన విధానం అందించాలని మూసి పునర్జీవనానికి ప్రభుత్వం నడుం బిగించిందని పేర్కొన్నారు. లేనిపోని కుట్రలు విమర్శలు చేస్తూ మూసి పునర్జీవనాన్ని మాత్రం అడ్డుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.

### ఎంత ఇబ్బంది ఉన్నా హామీలను నెరవేరుస్తాం..

### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

గత బిఆర్ఎస్ పాలకుల నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని అమలు చేసి తీరుతామని దీనిపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. గత టిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలను మోసగించారని మండిపడ్డారు. వారి నిర్వాకం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందని దీంతో తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం ఎల్లప్పుడు అండగా ఉంటుందని గుర్తుంచుకోవాలని మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సూచించారు.



# నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి




అనంతరం ములుగు రోడ్డు లోని ఇండస్ట్రియల్ ఏరియాలో నూతనంగా నెలకొల్పబడిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ భవనం నుండి అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఈ నూతన నార్కోటిక్ పోలీస్ స్టేషన్ తొలి డి.ఎస్పీ బాధ్యతలు చేపట్టిన సైదులుని నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు ఎస్పీ సాయి చైతన్య అభినందించారు. ఈ సందర్బంగా నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రధాన లక్ష్యమని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వరంగల్ లో నూతనంగా నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని. ముఖ్యముగా వరంగల్, ఖమ్మం కమిషనరేట్ పరిధితో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను నియంత్రణ చేయడంతో పాటు విద్యార్థులకు బాల్యం నుండి మత్తు పదార్థాలపై కల్పించడంటో పాటు, డ్రగ్స్ వినియోగం, అమ్మకాలు పాల్పడటం ద్వారా జరిగే అనర్థాలపై విద్యార్థులు, ప్రజలకు అవగహన కల్పించడం జరుగుతుందని.. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్ లో ఒక డి. ఎస్పీ, ఇద్దరు ఇన్స్ స్పెక్టర్లు, ముగ్గురు ఎస్. ఐలు, నాలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఏడుగురు కానిస్టేబుళ్ళు పనిచేస్తారని. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వగలరని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని నార్కోటిక్స్ డైరెక్టర్ తెలిపారు, ఈ కార్యక్రమం ఇన్స్ స్పెక్టరు రవిందర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ బ్యాంకులో భారీ చోరీ..

మొదటిపేజీ తరువాయి




పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 10 గంటలకు బ్యాంకు సిబ్బంది యథావిధిగా బ్యాంకుకు వెళ్లారు. అయితే బ్యాంకు షెట్టర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూడగా.. వస్తువులు, ఫైల్స్ చిందర వందరగా పడి ఉన్నాయి. తీవ్ర భయాందోళనకు గురైన బ్యాంకు సిబ్బంది ఆలస్యం చేయకుండా పోలీసుల సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు వెనుక వైపున ఉన్న కిటికీని గ్యాస్ కట్టర్ సాయంతో తొలగించి లోపలికి చొరబడినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంకు ఊరు చివరన నిర్మానుష్య ప్రాంతంలో ఉండటంతో చోరీ చేయటం దుండగులకు సులభమైంది. బ్యాంకు లోపలికి చొరబడిన దొంగలు లాకర్లలో భద్రపరిచిన సుమారు 10 కేజీల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. చోరీకి గురైన బంగారం విలువ దాదాపు రూ.7 కోట్లు ఉంటుందని అంచనా. గతంలో కూడా ఓసారి ఇదే బ్యాంకులో చోరీకి దుండగులు విఫలయత్నం చేశారు. ఈసారి మాత్రం మాత్రం పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మండల కేంద్రంలోని పలు సీసీటీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన బంగారు ఆభరణాలు చోరికి గురయ్యాయన్న విషయం తెలుసుకున్న ఖాతాదారులు భారీగా బ్యాంకు వద్దకు చేరుకున్నారు. అక్కడ బాధితులు ఆందోళన వ్యక్తం చేయడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**230 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం**

**నిందితుడికి రిమాండ్**

**వివరాలు వెల్లడించిన ఎస్ఐ అశోక్**

*భూపాలపల్లి (గణపురం) నవంబర్ 19 ప్రభాతవార్త*



అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మంగళవారం తెలిపారు. గణపురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ వివరాలను వెల్లడించారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో 1000 క్వార్టర్స్ సమీపంలో పున్నం అజయ్ కుమార్ అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రంలోని మల్కానగిరిప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి తెచ్చిఅవసరమున్న వ్యక్తులకు అధిక ధరలకు అమ్ముతున్నాడనే పక్క సమాచారఃతో తమ సిబ్బందితో వెళ్లి 1000 క్వార్టర్స్ ఎదురుగా ఉన్న బస్సు షెల్టర్ వద్ద పున్నం అజయ్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. తనిఖీ చేయగా అతని వద్ద 230 గ్రాముల ఎండు గంజాయి దొరకగా వెంటనే పంచుల సమక్షం లో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ సమావేశంలో గణపురం రెండవ ఎస్ఐ పోరిక లాల్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్‌పై కేసునమోదు

*రఘునాథపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త :*



రోడ్డుపై లారీని పార్కుచేసి రెండుకార్లు ఢీకొనే విధంగా ప్రవర్తించిన లారీ డ్రైవర్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్‌యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రంలోని సిరి కాటన్ జిన్నింగ్ మిల్లు వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ ఇద్రిస్ తన లారీని రోడ్డుపక్కన ఆపినట్లు ఆపి ఒకేసారి రోడ్డుమీదకు తీసుకెళ్లాడు. దీంతో వెనుకాలే వస్తున్న రెండుకార్లు ఒకదానికి మరొకటి ఢీకొని పూర్తిగా ధ్వంసమయ్యాయి. కారు యజమాని కొమ్మురాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీడ్రైవర్‌తోపాటు జిన్నింగ్ మిల్లు యజమానిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులు చదువు-క్రీడల్లో ప్రతిభ చూపాలి

*పాలకుర్తి, నవంబరు 19 ప్రభాతవార్త :*

మండలంలోని బమ్మె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బమ్మె పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథాలయం 4వ వార్షికోత్సవంతోపాటు 57వ గ్రంథాలయ వార్షికోత్సవాలు ఈనెల 14నుంచి 20వరకు జరుగుతున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులకు త్రైమాసిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన మొదటి రెండవ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలను, పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్, సమాజసేవకుడు జంపాల రాజు పాల్గొని బహుమతులను అందచేశారు. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం రామ్మోహన్‌రావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.స్వామి, ఎండి.నూర్జహాన్‌బేగం, ఎండి.యాకూబ్, పీఈటీ గణేష్ పాల్గొన్నారు.



## జిల్లాకమిటిలోకి గార్ల మండలం నుండి నలుగురికి చోటు

*గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:*



డోర్నకల్ పట్టణంలో రెండురోజుల క్రితం జరిగిన సిపిఎం జిల్లా 3వ మహాసభలో గార్ల మండలం నుండి జిల్లా కమిటిలోకి నలుగురిని ఎంపిక చేసినట్లు సిపిఎం మండల కమిటి మంగళవారం తెలిపింది. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులుగా కందునూరి శ్రీనివాస్ తిరిగి 3వసారి ఎన్నికైనారు, కందునూరి కవిత 3వసారి జిల్లాకమిటి సభ్యురాలిగా ఎన్నిక, భూక్య. హరినాయక్ జిల్లా కమిటి సభ్యులుగా 2వసారి ఎన్నిక, మండల కార్యదర్శి అలవాల సత్యవతి జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నికకావడం మొదటిసారి అని తెలిపారు. గార్ల మండలం ఎన్నో పోరాటాలకు బలమైన మండలంగా నిలిచిందని, భవిష్యత్‌లో మరెన్నో ఉద్యమాలకు ఈకమిటి నాయకత్వం వహించనున్నదని, జిల్లా కమిటిలోకి ఎన్నికైనందుకు జిల్లా, రాష్ట్రకమిటికి,లకు కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం ఉద్యమాలను ప్రోత్సహిస్తు అండగా నిలుస్తున్న మండల కమిటి సభ్యులకు, కార్యకర్తలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా పార్టికి సహకరిస్తున్న శ్రేయోభిలాషులకు ప్రజాప్రతినిధులకు, రాజకీయపార్టిల నాయకులకు, ప్రజలకు నూతనంగా ఎంపికైన కందునూరి శ్రీనివాస్, భూక్య హరినాయక్, కందునూరి కవిత, అలవాల సత్యవతి దన్యవాదాలు తెలిపారు.

## పరామర్శించిన టియుడబ్ల్యూజె(ఐజెయు) నాయకులు

*గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:*



ఇటివల ప్రమాదానికి గురైె ఖమ్మం పట్టణంలోని ఓప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుప్రభ మండల రిపోర్టర్ దువ్వ సతీష్‌ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయు) జిల్లా అద్యక్షులు చింతనూరి శ్రీనివాస్ మంగళవారం మండల జర్నలిస్టు, సభ్యులతో కలిసి పరామర్శించారు. ఈసందర్బంగా ప్రమాదానికి గల కారణాలు, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యానికి గురైన, ప్రమాదాలకు గురైె ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ఆర్ధికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ నుండి 10వేల రూపాయలను ఆర్ధిక సహాయంగా సతీష్‌కు అందించారు. త్వరగా కోలుకోవాలని, అధైర్యపడోద్దని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయకార్యదర్శి రావూరి ప్రశాంత్, మండల గౌరవ అద్యక్షులు తాళ్ళూరి కొండల్‌రావు, మండల ఉపాద్యక్షులు మందుల వెంకటరమణ, నాయకులు ఎడ్ల రాజశేఖర్, తదితరులు పాల్గొని పరామర్శించారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

*గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:*

వైద్యఆరోగ్య శాఖలో యేండ్ల తరబడి ఏజన్సి, మారుమూల ప్రాంతాలో అంకితభావంతో ప్రజలకు సేవలు చేసిన కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే పర్మినెంటు చేయాలని గిరిజన లంబాడీల ఐక్యవేధిక రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంటు చేయాలని కోరుతు గిరిజన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వైద్య ఆరోగ్యశాఖలో ప్రత్యేక ఏజన్సి జీఓ ద్వారా మారుమూల ఏజన్సి, అటవీ, గ్రామీణ ప్రాంతాలలో పేదప్రజలకు ఎన్నో సంవత్సరాలు వైద్యసేవలందించారని తెలిపారు. ప్రభుత్వ పరిశీలన ఆలస్యం కావడంతో రెగ్యూలర్ కాకుండా 60మంది ఆదివాసీ కాంట్రాక్టు ఉద్యోగులు అన్యాయానికి గురైనారని ఆవేధన వ్యక్తం చేశారు. రెగ్యులర్‌కు నోచుకొని 60మంది కాట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల ఆర్ధిక భవిష్యత్‌ను ఆలోచించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపేవింధగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సానుకూలంగా స్పందించి ఈవిషయమై ప్రభుత్వం దృష్టికి, ఆరోగ్యశాఖ దృష్టికి తీసుకెళ్ళి కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రాజ్‌కుమార్ పెర్కొన్నారు.

## ఘనంగా మాజీప్రధాని ఇంధిరా గాంధి జయంతివేడుకలు

*గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:*



భారత మాజీప్రధాని శ్రీమతి ఇంధిరాగాంధి జయంతి వేడుకలు మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. ఉక్కుమహిళ భారతరత్న ఇంధిరాగాంధి జయంతి సందర్బంగా మంగళవారం స్థానిక నెహ్రుసెంట్‌లో మండల కాంగ్రేస్‌పార్టి ఆద్వర్యంలో మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు మండల నాయకులతో కలిసి ఇంధిరాగాంధి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు దేశప్రధానిగా ఆమేహయాంలో గరీబి హటావ్ అనే నినాదంతో బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి వారి హృదయాల్లో నిలిచారన్నారు. దేశంలో అనేక పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించి యువతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. అంతేకకా బ్యాంకులను జాతీయకరణం చేసి ప్రజలకు సేవలను చేరువగా చేశారని, అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి వారి అభ్యున్నతికి దోహదపడి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఘనత ఆమేకే దక్కుతుందని కొనియాడారు. ప్రపంచదేశాలలో భారతదేశ ఉక్కు మహిళగా ఆనాడు నిలిచారని, ఆమే ఆశయాలను స్పూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టుతూ ఇంధిరమ్మరాజ్యంను గుర్తు చేస్తు ప్రజాపాలనను కొనసాగిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర నాయకులు ఎడ్ల అప్పయ్య, ఎస్సిసెల్ జిల్లా కన్వినర్ బాపనపల్లి సుందర్, జిల్లానాయకులు గంగావత్ రాంసింగ్, ఎస్టిసెల్ మండల అద్యక్షులు పర్తియా, యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, పెద్దకిష్టాపురం యూత్ నాయకులు రామ్‌కుమార్, మండల నాయకులు పిల్లలమర్రి వీరస్వామి, ఏసుమల్ల రాజశేఖర్, భూక్య రాంసింగ్, కాముని శ్రీనివాస్, గులగటుటన బాబు, హరి, బోడ అశోక్, బొడ్డు నరసింహరావు, వెంకన్న, రఫి, గిరి, శ్రీకాంత్, తదితరులున్నారు.

## ప్రజాపాలన కళాయాత్ర ప్రారంభం

**-జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్**

*మహబూబాబాద్,నవంబర్19,ప్రభాతవార్త:*



తెలంగాణ సాంస్కృతిక కళాకారుల వాహనాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, వీరబ్రహ్మాచారిలతో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 19నుండి డిసెంబర్ 7వరకు జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు మున్సిపాలిటిలు, 18మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై టీం లీడర్లు గిద్దె రాంనర్సయ్య, బండ వెంకన్న, రవీందర్‌గౌడ్‌ల నేతృత్వంలో ప్రచారం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాదన, డిసిఓ వెంకటేశ్వర్లు, టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, డిహెచ్ఓ మరియన్న, డిఏవో విజయనిర్మల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చొద్దు

*బయ్యారం,నవంబర్19,ప్రభాతవార్త:*

రైతులు పంట సాగుచేసిన తర్వాత అవశేషాలను కాల్చకండా ఉండాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు. మంగళవారం రైతుల పంటపొలాలను సందర్శించి వారితో మాట్లాడుతూ వరి, మొక్కజోన్న అవశేశాలు కాల్చడం వలన భూమి ఉన్న బ్యాక్టీరియా నశిస్థాయని అన్నారు. వాతావరణం, గాలి కాలుష్యంతో జీవ వైవిద్యానికి మానవాళికి ప్రమాధం జరిగే అవకాశం ఉందన్నారు. పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం వల్ల భసారం పెరిగి పంటలకు కావాల్సిన పోషకాలు సంమృద్ధిగా లభ్యమవుతాయని తద్వారా పంటల దిగుబడి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భద్రయ్య, ఏఈవో రచన తదితరులు పాల్గొన్నారు.




## ప్రమోషన్ పత్రాలను అందజేసిన గని మేనేజర్

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో మంగళవారం పలు విభాగాల్లో ప్రమోషన్ పొందిన కార్మికులకు పత్రాలను గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ అందజేశారు. గని ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ మాథ్యూస్ జాన్సన్, అండర్ మేనేజర్ అభిషేక్, సాజిద్, వేల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్‌కుమార్, యూనియన్ నాయకులు దోర్నాల తిరుపతి, గట్టు రాజు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన ఐఎన్‌టియుసి నాయకులు


*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభ వరంగల్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహిస్తున్న క్రమంలో భూపాలపల్లి ఏరియాకు చెందిన ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్లారు. సీఎం బహిరంగ సభను విజయవంతం చేయటం కోసం భూపాలపల్లి ఏరియా నుండి సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, బ్రాంచీ నాయకులు కుడుదుల శంకర్, శ్రీకాంత్, కొలిపాక నర్సింగరావు, చేరాలు, సమ్మిరెడ్డి, మంద శ్రీనివాస్, చీర్ల రాజేష్, కృష్ణ, గట్టురాజు, బేరి రాజయ్య, రాయమల్లు, రాజం, గందం సంతోష్, రఘురెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్, ఈ మల్లేష్, మాతంగి రమేష్, నాగరాజు, సాయి, కంకల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*టేకుమట్ల, నవంబర్ 19, ప్రభాతవార్త*



టేకుమట్ల మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి దగ్గర చేసి భారతీయుల గుండెల్లో నిలిచిపోయారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి వీరేశం సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్ గౌడ్, కోశాధికారి శాస్త్రాల కిరణ్ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎలబోయిన రాజేందర్ వంగ నరేష్ కొయ్యల చిరంజీవి సంగి రవి, అల్లం ఓదెలు, మమ్మద్ కమురుద్దీన్ కట్ల లక్ష్మయ్య యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేయబడని కుటుంబాల వివరాలను నమోదు చేయించుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో ఇప్పటి వరకు సర్వే చేయబడని కుటుంబాలు తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు హెల్ప్‌లైన్ నంబర్ 8978180036 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయంలోని 23వ బ్లాకులో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూక్యా కవిత, కుమార్ నివాసాల్లో సర్వే కార్యాకలాపాలను పరిశీలించి, సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ కార్తీక్ నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. 23వ బ్లాక్ పరిధిలో నీటి సమస్యలపై స్థానికులు చేసిన విజ్ఞప్తికి కలెక్టరు స్పందించారు. నీటి నిల్ల ట్యాంక్ పరిశీలించి, సరఫరా కోసం మోటారును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని గుర్తించామని, విద్యుత్ అధికారులతో చర్చించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నోడల్ అధికారి సిద్ధార్థ, ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కండ్ల మంటతోనే మంత్రి శ్రీధర్‌బాబుపై అనాలోచిత ఆరోపణలు

**-నారాయణరెడ్డి, పుట్ట మధు సినిమా డ్రామాను ప్రజలు గమనిస్తున్నారు**

**-అభివృద్ధిని ఓర్వలేకనే శ్రీధర్‌బాబుపై అవినీతి ఆరోపణలు..**

**-శత్రువును కూడా ప్రేమించే గుణమున్న ఏకైక నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబే**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య**



*కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త*

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈప్రాంతంలో చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేకనే బిఆర్ఎస్, బిజెపి నాయకులు రాజకీయ పబ్బం గడుపుకునేందుకే అవినీతి ఆరోపణలు గుప్పిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు మాట్లాడారు. సోషల్ మీడియాలో, ఇతరత్రా వార్తలు మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులపై వస్తున్న వార్తలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే స్వయంగా నేను కాదు మంత్రి శ్రీధర్‌బాబునే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రి తర్వాత నాకంటే ఎక్కువగా పని చేస్తున్నారని తోటి మంత్రులు కూడా ఎన్నో సందార్భాల్లో కూడా శ్రీధర్‌బాబు కష్టాన్ని,శ్రమను, ఆలోచనలను, తెలివితేటలను పొగుడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ప్రాయాణం చేసేందుకు తోడ్పడే కృషిని వారందరూ కొనియాడడం జరిగిందన్నారు. ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రజాపాలనలో మంత్రి శ్రీధర్‌బాబు చేస్తున్న అభివృద్ధి, కృషిని ఓర్వలేకనే ఇక్కడ ఉన్నటువంటి నాయకులు ఈయొక్క 11నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో శ్రీధర్‌బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని, కృషిని ఓర్వలేకనే శ్రీధర్‌బాబుకే గురువులం 30ఇయర్స్ ఇండస్ట్రీ అంటూ గొప్పలు చెప్పుకునే బిజెపి నుండి చల్ల నారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నుండి పుట్ట మధు ఇద్దరు కూడా సినిమా డ్రామా ఆడడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ వీరిద్దరిని గమనించాలని, ఎవరూ ఎక్కడి నుండి ఏస్థాయిలో వచ్చారని అన్నారు. కేవలం 2ఎకరాల నుండి 200ఎకరాల వరకు, రాళ్ళ కొట్టే స్థితి నుండి రాతికట్టడాలను కట్టే వరకు, ఫాంహౌజ్‌లు కట్టుకునే వరకు ఎదిగి ఉన్నారని ఆరోపించారు. మంత్రి శ్రీధర్‌బాబు 25సంవత్సరాల రాజకీయ జీవితంలో ఒక 25పైసలకు కూడా నష్టం చేసిన చరిత్ర లేదన్నారు. శత్రువును కూడా ప్రేమించే గుణమున్న ఏకైక నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులేనని అన్నారు. రాష్ట్ర చరిత్రలనే ఇలాంటి నాయకుడు లేడని అనేక సందర్భాల్లో అందరూ కొనియాడారని అన్నారు. అలాంటి నాయకునిపై చల్ల నారాయణ రెడ్డి ఏదో మైకంలో ఉండి దాడులు చేద్దాం అని మాటలు చెప్పడం, ఆమాటలు నిజమని నమ్మి పుట్ట మధు అనుచరులంతా ఎగిరెగిరి ప్రెస్ మీట్‌లు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. పదవులు కోల్పోయి కొన్ని నెలలు కూడా కాక మాకున్న అక్రమ ఆస్తులు పోతాయోమోననే దిగాలుతో వారు డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. లేని గందరగోలాన్ని సృష్టించి ప్రజల్లో ఏదో మనుగడ ఉండేలా చూసుకోవడం ప్రజలకు అంతా తెలుసేనని అన్నారు. చల్ల నారాయణ రెడ్డి చంపాలని ఆరోపించడం ఏంటని, పుట్ట మధే నన్ను చంపాలని 2016లో డిజిపి పుట్ట మధే ఇచ్చారని ఆరోపించారు. నారాయణ రెడ్డి మాటలు నిజమైతే ఏదిఏంటో కనువిప్పు చేసుకోవాలని హితవు పలికారు. ఓపార్టీలో ఉంటూ ఓపార్టీపై నిరాధార ఆరోపణలు చేసుకుంటూ, వ్యక్తిగతంగా దూషిస్తూ అమాయకులను కేసుల పాలు చేస్తున్న కుట్ర జరుగుతున్నదని, వీరంతా కూడా ప్రజల్లో కూడా విశ్వాసం కోల్పోయారని, పదవులు పోయి తిరిగి గన్‌మెన్‌లను రప్పించుకోవడానికి అక్రమ మార్గంలోకి రావడానికి చేస్తున్న కుట్రేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ గమనిస్తున్నారని, ఏదో ప్రయివేట్‌లో 10పాసై ఉపాధి లేక రాజకీయాల్లో వచ్చిన వ్యక్తులని అన్నారు. శ్రీధర్‌బాబు ఉన్నత విద్య చదివి, 100ల ఎకరాలు దానం చేసి కోట్ల రూపాయల కంపెనీలను కూడా కాదని ప్రజాక్షేత్రంలో ఉంటున్నారని అన్నారు. రెడ్డి(గాండ్ల) సభతో ప్రజలలో గుర్తింపు కనుమరుగవుద్దనే నెపంతోనే నిరాధరణ ఆరోపణలు చల్ల నారాయణ రెడ్డి చేయడం జరుగుతుందని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో అనేక సందార్భాల్లో రాత్రి, పగలు అనే తేడా లేకుండా శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులు అనేక కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీపన్, మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, భూపెల్లి రాజు, మాజీ సర్పంచ్‌లు నవీన్ రావు, అంగజాల అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి, గడవేన దేవేందర్, జాగిరి రాజబాపు, మేడిపల్లి కిరణ్, సుందిళ్ల ప్రభుదాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు కేంద్రమంత్రి జయంతి బాయ్ బాంబునియా రాక

*ప్రభాతవార్త,రేగొండ :*

రేపు గురువారం మండలానికి కేంద్రమంత్రి నిముబెన్ జయంతి బాయ్ బాంబునియా రానున్నారు. కంజుమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రి బాంబినియా మండలంలో పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలుతీరును పరిశీలించనున్నారు. రైతు వేదికలలో రైతులతో మాట్లాడి రైతుల కష్టాలు తెలుసుకుంటారని సమాచారం. ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అంగన్వాడి సెంటర్లను, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందా లేదా తెలుసుకుంటారు. ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించి రోగులతో మాట్లాడతారని తెలిసింది.

# సిపిఎం మహాసభను విజయవంతం చేయండి

*హసన్ పర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త.*



డిసెంబర్ మాసంలో జరగబోయే సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లా రెండో మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా సెక్రెటరీ వాసుదేవ రెడ్డి కోరారు. మంగళవారం హసన్ పర్తి ఎర్రగట్టుగుట్ట సమీపంలో గల ఓ వేడుకల మందిరంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు పుల్లా అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాసుదేవ రెడ్డి, జిల్లా సెక్టర్ సభ్యుడు గాధ ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి పార్టీ 2014లో ఇచ్చిన హామీలను ఏ ఒక్క నెరవేర్చ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఊసే లేదు ఆయన అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తానని ఇప్పటివరకు జాడే లేదు గుర్తు చేశాడు. ప్రభుత్వ ఆస్తులన్నిటిని ప్రైవేటు ఆస్తులుగా మారుస్తూ, శ్రీరాముడు పేరు చెప్పి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు అని ఆయన అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోనికి రాకముందు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణంగా నెరవేర్చలేదు అని ఆయన అన్నారు. వితంతువులకు నాలుగేళ్ల పెన్షన్ ఇస్తానని, ఇ గృహ మహిళలకు 2500 ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు ఇవ్వలేదు ఆయన అన్నారు. రైతులకు మద్దతు ధర ఇస్తానని చెప్పి, ఇప్పటికీ అతి గతి లేదని అని ఆయన అన్నారు. గ్రామల్లో ఉన్న కూలీకి 12 వేల రూపాయలు ఇస్తానని ఇప్పటివరకు దాని జాడే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు పాల్గొని డిసెంబర్ జరగబోయే 14, 15 జిల్లా మాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇల్లు లేని నిరుపేదలకు ఎక్కడ భూ పోరాటం చేస్తున్నారో అక్కడే సర్వే చేసి అరులైన వారికి ఇల్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మందు సువదర్ గబ్బర్ సతీష్ జూకంటి పద్మ వేలు సుమన్ వేలు రజిత పిండాల రవి దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కులగణన తో సామాజిక న్యాయం

### తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వరరావు రాజకీయాలు లేకుండా ప్రజాస్వామ్యం లేదు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయు నవంబర్ 19, ప్రభాతవార్త*



:దేశంలో 76 ఏళ్లుగా అన్ని రంగాల్లో వెనుకబాటు తనానికి ఉన్నత వర్గాల ఆధిపత్య ధోరణే కారణమని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వరరావు అన్నారు.పూలే ఆశయ సాధన సమితి (పాస్) అధ్యక్షుడు సంగాని మల్లేశ్వర్ అధ్యక్షతన మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం కాన్ఫరెన్స్ హాల్ లో "కులగణన సామాజిక న్యాయం" అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సదస్సు కు పాస్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ కులగణన మూలంగా రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఒసి వర్గాల జనాభా, వారి ఆర్థిక పరిస్థితి, ఆదాయ వనరులు,విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బహిర్గతం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో ఉన్న జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయ,ఆర్థిక రంగాల్లో అత్యధిక జనాభా ఉన్న తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ సమగ్ర కులగణన నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ అగ్రనేత ,ఎంపీ రాహుల్ గాంధీ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంకా రాజకీయ ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాలు ఉన్నత వర్గాల చేతుల్లోనే ఉందని వెల్లడించారని ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు గుర్తు చేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు లేకుండా ప్రజాస్వామ్యం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ డి శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, కంజర్ల నరసింహా రాములు, పి.వెంకటేశ్వర్లు, డాక్టర్ మోటె చిరంజీవి, ఈర్ల సురేందర్ , పాస్ , వివిధ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముస్త్యాల లో ఘోర రోడ్డు ప్రమాదం

*ప్రభాతవార్త, బచ్చన్నపేట, నవంబర్19*



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి కట్కూరు గ్రామానికి చెంది నటు వంటి ఏనుగుల కరుణా కర్(38), దూసరి సాయిలు (37) సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామం ప్రగతి స్కూల్ వద్ద నేషనల్ హైవే జనగామ నుండి సిద్దిపేట రహదారి పై చేర్యాల నుండి బైక్ పై స్వగ్రామానికి వెళ్తుండగా ముస్త్యాల గ్రామం ప్రగతి స్కూల్ దగ్గర కారు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందారు

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభలో పాల్గొన్న బాక్సర్ నికిత జరీన్, షూటర్ ఇషా సింగ్

*ప్రభాతవార్త సుబేదారి:*

మంగళవారం రోజు హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్స్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సభలో బాక్సర్ నిఖిత్ జరీన్, ఇషా సింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు వీరిద్దరూ తమ తమ విభాగాల్లో అర్జున అవార్డులను అందుకున్నారు

## మహిళా శక్తికి నిదర్శనం ఇందిరాగాంధీ.

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

*.శాయంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*

:సాధారణ మహిళ అసాధారణ శక్తిగా ఎదుగుటకు ఇందిరాగాంధీ ప్రస్థానమే నిదర్శనమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ప్రధాని, ఉక్కు మహిళ దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఓ మహిళగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, పేదల నిర్మూలనకు మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా అనే విధంగా విశ్వఖ్యాతిని గడించారని అభిప్రాయపడ్డారు. నేటి తరంలో సుపరిపాలన అంటే ఇందిరమ్మ రాజ్యం అనే నినాదం చొచ్చుకుపోయిందని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం విడిచారని గుర్తు చేసుకున్నారు. ఇందిరా ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, బాసని శాంత, మారపల్లి కట్టయ్య, బాసరి మార్కండేయ, మరపల్లి రాజేందర్, వరదరాజు, నరేష్ రెడ్డి, శంకరాచారి, రాజు తదితరులు పాల్గొన్నారు






## రైతులు వరి కొయ్యలను కాల్చవద్దు

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 19*



వరి రైతులు ఎవరు కూడా వరి పంట మొల్లను/కొయ్యలను కాల్చవద్దు వరి కొయ్యలను కాల్చడం వలన నేలలో ఉండే సేంద్రియ కార్బనం మరియు పంట పెరుగుదలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశించటంతోపాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతుంది పంట అవశేషాలను మరియు వరి కొయ్యలను నేలలో కలియదున్ని సింగిల్ సుపర్ ఫాస్పేట్ వేయటం ద్వారా మంచి ఎరువుగా తయారై పంట ఎదుగుదలకు తోడ్పడుతుంది మరియు నేల సారవంతమవుతుంది పంట అవశేషాలు మరియు వరి కొయ్యలను కాల్చిన పర్యావరణ కాలుష్యానికి పాల్పడిన ప్రభుత్వం చట్ట రీత్యా చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంది.

## సీఎం సభకు తరలిన హసన్ పర్తి కాంగ్రెస్ నాయకులు.

*హసన్ పర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త.*



ఇందిరా మహిళా శక్తి విజయోత్స వ సభ కు హసన్ పర్తి, ఎర్రగట్టుగుట్ట, భీమారం డివిజన్ ల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. హసన్ పర్తి 66 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, భీమారం గడ్డం శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కార్యకర్తలు జనం ను సమీకరించి, ఆర్టీసీ బస్సులు, ఆటోల ద్వారా నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చేరుకున్నారు. సభకు వెళ్లిన వారిలో మాజీ జెడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, ఉపసర్పంచ్ బల్ను కురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జన్ను రవీందర్, దూడల ప్రకాష్, గొరై రమేష్, పోతరాజు ప్రభాకర్, అరెల్లి వెంకటస్వామి, జన్ను చేరాలు, ఆరేపల్లి మధు, వల్లాల గంగాధర్, ప్రభాకర్, మేకల బాబు తదితరులు ఉన్నారు

## ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి.

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి.

*శాయంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*

:ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రకటనలకె పరిమితమైందని పేర్కొన్నారు.సిపిఎం శాఖ కార్యదర్శిగా చిలకల కొమరయ్య.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) శాయంపేట శాఖ కార్యదర్శిగా మాజీ సర్పంచ్ చిలకల కొమరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి తెలిపారు. సిద్ధాంతానికి లోబడి పని చేస్తున్న కొమురయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు.కమిటీ సభ్యులుగా మాదాసు తిరుపతి, బల్ల రవి, కొమురయ్య, ఎల్లయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, సమ్మయ్య, వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం

**తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్య**

**అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్ల పనులు పూర్తి చేయాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**





**ములుగు, నవంబర్ 19, ప్రభాతవార్త :** ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండల అనుసంధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలంలో రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జాకరం నుండి ఇంచేర్వుపల్లి బీటీ రోడ్డు,80 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుండి మాడా లక్ష్మారెడ్డిపల్లె బీటీ రోడ్డు,80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి ఏసునగర్ బీటీ రోడ్డు,ఒక కోటి యిరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి దేవనగర్ వయ యపలగడ్డ్ బీటీ రోడ్డు లను మంత్రి అనసూయ సీతక్క , జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏ ం ా ్ప ట ు చే య ు డా ని కి వ ం చా య ు తీ రాజ్ శాఖ ద్వారా 12 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం లింకు రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, నాసి రకంగా పనులు చేసే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసు కుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటాలని, చెట్ల తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు. మల్లంపల్లిలోని ఉమర్ ఖాన్ కు చెందిన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనుఅమలు చేస్తున్నామని, రానున్న రోజులలో మిగిలిపోయిన హామీలనుఅమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నదని, రైతు పండించిన ప్రతి గింజలు కొనడమే కాకుండా రైతు భరోసా అమలు చేస్తామని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ యస్ ఇ అజయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.అంతకు ముందు జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యు ప్లాంటేషన్ మొక్కలను మంత్రి అనసూయ సీతక్క, ములుగు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ బానోత్ రవి చంద్ర కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలిసి నాటి నీరు పోశారు.ఈ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ , జిల్లా సంక్షేమ అధికారి శిరీష ములుగు ఎంపిడిఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా డాగ్ స్క్వార్డ్ తో తనికీలు

పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్



గోవిందరావుపేట ప్రభాతవాప్తసర చౌరస్తా కూరగాయల మార్కెట్, పరిధిలో మంగళవారం నాడు గంజాయి నిర్మూలనే లక్ష్యంగా డాగ్ స్క్వాడ్ తో పసర ఎస్సై అచ్చు కమలాకర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశానుసారం జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు లేకుండా చేయాలి అనే లక్ష్యంతో పసర పోలీసు స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. పస్రా ఎస్ ఐ అచ్చ కమలాకర్ మాట్లాడుతూ,తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని, వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ప్రాణాలకు హానిచేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రజలు యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సివిల్ పోలీస్ లు డాగ్ స్క్వార్డ్ టీముతో ప్రతి కిరణం షాప్ లు, పాన్ షాప్ లు, తనికీలునిర్వహించామని, ఎట్టిపరిస్థితుల్లో గంజాయి కాని ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలు వినియోగించిన ,అమ్మిన వారిపై చట్ట రిత్య చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా గంజాయి కాని ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలు కాని అమ్మినట్టు తెలిసినచో పసర పోలీసులకు సమాచారంఇవ్వాలని అన్నారు.వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, పిల్లల భవిష్యత్తుకై, పోలీసులు తమ బాధ్యత తీసుకున్న పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని ఎస్ ఐ అచ్చు కమలాకర్ కోరుతున్నారు.

# చలికాలం లో ప్రజలు తస్మాత్ జాగ్రత్త




*ములుగు, నవంబర్ 19 ప్రభాతవార్త :*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ములుగు డాక్టర్ గోపాలరావు ప్రజలకు పత్రికా ముఖంగా తెలియజేయునది, చలికాలం తీసుకోవలసిన జాగ్రత్తల పైన ఈ క్రింది విధముగా తగు సూచనలు తెలిపినారు. పెరుగుతున్న చలి తీవ్రత వలన వృద్ధులు చిన్నపిల్లల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని తెలిపినారు. చలి తీవ్రత క్రమంగా పెరగడం, ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది .ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరము, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.ఈ నేపథ్యంలో వృద్ధులు చిన్నారులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి. దగ్గు, ముక్కుకారడము, శాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి చిన్నారుల ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ వల్ల ఏర్పడే నిమోనియా బారినపడి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ ,ప్రోటో జోనల్ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గాలి ద్వారా సూక్ష్మజీవులు శరీరంలో ప్రవేశించి తెల రక్త కణాలను ,నిర్వీర్యం చేయడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుంది అని తెలిపినారు .పిల్లలు వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధికి గురి అయి ఇబ్బందులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది చిన్నపిల్లలకు షెటర్స్ ,చెవులకు టోపీ, కాళ్ల చేతులకు , గ్లౌస్, సాక్స్ వేయాలి, నెల వయసు గల చిన్నారులను తల్లి పొత్తికడుపులో పెట్టుకోవాలి, ఉదయం పూట ఎండలో కాసేపు ఉంచాలి, చిన్నారులతో ఉదయము మరియు రాత్రి ప్రయాణాలు చేయవద్దు పిల్లలకు అవసరమైన టీకాలు ఇప్పించాలి, ముఖ్యంగా అస్తమ వ్యాధి ఉన్న వారు చలిగాలిలో గల తేమకు గురి కాకుండా జాగ్రత్తపడాలి. రాత్రి వేళలో చల్లగాలి రాకుండా ఇంట్లో కిటికీలు తలుపులు మూసివేసి వెచ్చదనం కోసం వేడినిచ్చే ఎక్కువ వోల్టేజ్ బల్బులను వేసుకోవాలి. ప్రజలంతా ఈ జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపినారు.

## కరెంట్ తీగలు తగిలిస్తే కఠిన చర్యలు తప్పవు


పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంగళవారం పసర పోలీస్ స్టేషన్ లో పంటలకు రక్షణగా, అటవీ జంతువులను వేటాడానికి అక్రమంగా కరెంటు తీగలు అమరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పసర ఎస్సై అచ్చు కమలాకర్ హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాలలోఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చడంతో జరిగే ప్రమాదాలపై మంగళవారం పసర పోలీస్ స్టేషన్లో అవగాహన కల్పించారు.ఈ సమావేశం లో ఎస్ ఐ మాట్లాడుతూ, కొందరు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు విద్యుత్ తీగలు , ఉచ్చులు అమరుస్తున్నారుఅని, ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని వీటి వాళ్ళ మనుషుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని , ముఖ్యంగా రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కు వెళ్తున్న క్రమంలో విద్యుత్ తీగలు తగిలి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు మండలంలో ఉన్నాయని ఎవరైనా విద్యుత్ వైర్లు అమర్చినట్లయితే మాకు తెలిస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు.గతం లో మండలం పరిధిలో ఇటువంటి సంఘటనలు జరిగాయని, రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద విద్యుత్ తీగలు పెట్టకూడదు అని , దీని కొరకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు. ఇక మీదట ఎవరైనా ఇటువంటి సంఘటనలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైన కరెంటు వైర్లు,ఉచ్చులు పెట్టినచో పస్ర పోలీస్ వారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా పస్రా ఎస్ ఐ కోరారు.

## గరీబ్ హటావో రూపకర్త ఇందిరమ్మ

..ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,



దేశ ప్రధానిగా ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని విశిష్ట సేవలు అందించిన స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి ని మంగళవారం ఘనంగా జరుపుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ తెలిపారు. ఇందిరమ్మ గొప్ప పరిపాలన దక్షత కలిగిన ప్రధాని అని పిఏసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు కొనియాడారు. దేశంలో ని పేదరిక నిర్మూలన కొరకు గరిబీ హటావో దేశ్ బచావో నినాదంతో దేశాభివృద్ధి కి బాటలు వేసినట్లు తెలిపారు. మహిళా ప్రధానిగా, ఉక్కు మనిషిగా పేరు సంపాదించిన ఇందిరా గాంధీ దేశంలోని మహిళలు అందరికి ఎంతో ఆదర్శం అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆశయాలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నాయకులు బాలసాని వేణు, మురళీ, సీతాదేవి, ప్రసాద్, సరస్వతి,నాగరాజు, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన జర్నలిజం చేయాలి

ములుగు డిఎస్పి రవీందర్.




**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** నేటి సమాజంలో విలేకరులు విలువలతో కూడిన జర్నలిజం చేయాలని ములుగు డిఎస్పి రవీందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ములుగు డిఎస్పి రవీందర్ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న, గౌరవ అధ్యక్షుడు భూక్య సునీల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయాలని, వార్త కథనాలు ప్రచురించే సమయంలో ఒకటికి రెండుసార్లు విషయాలను తెలుసుకొని అధికారులను సంప్రదించి వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సమస్యల సాధనకు ప్రభుత్వానికి తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి జర్నలిజం వృత్తికి వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. వారితో పాటు టియుడబ్ల్యూజే ఐజేయు దాడుల నివారణ కమిటీ అధ్యక్షుడు జాలిగాపు శ్రీనివాస్,ఐజేయు నాయకులు బిక్కనూరు సుమన్ ఉన్నారు.

# చూరగొండయ్య గుట్టకు పర్యాటక సొగసులు

**పర్యాటకుల రాకతో సందడిగా మారిన గుట్ట ప్రాంతం**
**పొరుగుదేశాల సంస్థ ప్రతినిధులే కేంద్రానికి సిఫారసు చేశారు**
**చూడముచ్చటగా ఉన్న ఆదిమానవుల రాతి గుహలు**
**పరిశోధనా సంస్థలు కూడా ఈ గుట్టను అభివృద్ధి చేయాలని కోరారు**
**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించాలని పరిశోధక సంస్థల వినతి**

**తాడ్వాయి, నవంబర్ 19, ప్రభాతవార్త:** పర్యాటక ప్రాంతాల్లో ఒకటైనా చూరగొండయ్య గుట్టలోని పలు ఆసక్తికరమైన విషయాలు మరియు అంశాలున్నాయి. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం, కాటాపురం మీదుగా దామరవాయికి డబుల్‌రోడ్డు సౌకర్యం ఉంది. ఇక్కడికి సమీపంలోని పర్లాంగు దూరంలో చూరగొండయ్య గుట్ట ఉంటుంది. ఈ గుట్ట ఇటీవల కేంద్ర ప్రభుత్వ దృష్టిలో పడింది. దీని అభివృద్ధికి నిధులను కేటయించారు. పర్యాటకశాఖ అధికారులు కూడా ఈ మధ్య సందర్శించనున్నట్లు తెలిసింది. ఈ విషయం పరిశోధనా సంస్థ అధికారుల ద్వారా వెల్లడైంది. ఈ గుట్ట ఇప్పటికీ పొరుగుదేశాల సంస్థలు, పరిశోధనా సంస్థల దృష్టిలో పడింది. పర్యాటకుల సందర్శన పెరగడంతో గుట్టపై కనిపిస్తున్న రకరకాల చిత్ర, విచిత్రాల రాతి గుహలు అబ్బుర పరుస్తున్నాయి. ఈ గుహను అందులోని రాతి పనిముట్లను చూస్తే ఆదిమానవులు రాతి యుగంలో కొద్దిపాటి నాగరికథను తెలిసుకునే క్రమంలో రక్షణ కోసం తయారు చేసినట్లు తెలుస్తుంది. పర్యాటక సంస్థల ప్రతినిధులు సంస్థలు సైతం ఈ గుట్టను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలుస్తుంది. పచ్చని చెట్లు, గుట్ట రాళ్లు , అక్కడక్కడా ఏసు సిలువలు వెలసిఉన్నాయి. ఈ ప్రాంతం చూస్తే పర్యాటకులకు చూడముచ్చటగా ఉంటుంది. రోజంతా ఈ గుట్టపై ఉండి విశ్రాంతి తీసుకోవాలని అనిపిస్తుంది. రాతి గుహల్లో ఆదిమానవుల సమాధులు ఉన్నాయి. ములుగు జిల్లా కలెక్టర్‌గా ఆకునూరి మురళీ పని చేసినప్పుడు ఈ గుట్టను సందర్శించారు. ఆయన వెంట పరిశోధక సంస్థ ప్రతినిధులు కూడా ఉన్నారు. రాతి గుహలను చూసి ఆయన పలు విషయాలను తెలిపారు. ఈ రాతి గుహలను ఎలాగైనా బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా చాటాలని, అందుకు కావాల్సిన చర్యలను చేపట్టాని అన్నారు. గుట్టను పర్యాటకులకు తెలిసే విధంగా చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ రాతి గుహలను తెలియజేసేందుకు తాడ్వాయి నుండి గుట్టకు వచ్చేందుకు సౌకర్యాలు మెరుగుచేయాలన్నారు. ఇంతలోనే ఆయన బధిలీ అయ్యారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ ఈ గుట్టను సందర్శించి పరిశీలించాలని పర్యాటకులు కోరుతున్నారు.

# మేడారంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులేవి...?

**గత జాతర అనంతరం గంతలు పడితే ...**
**మళ్లీ జాతర రావాల్సిందేనా**
**మినీ జాతర వరకైనా మరమ్మతులు చేస్తారా**
**జాతరకు వచ్చే భక్తుల వాహనాలకు తప్పని అవస్థలు**
**అధికారుల నిర్లక్ష్య వ్యవహారమే కారణమా**




**తాడ్వాయి, నవంబర్ 19, ప్రభాతవార్త:** మేడారం ఏరియాల్లో అక్కడక్కడా అంతర్గత రోడ్లకు గుంతలు పడ్డాయని వాటిని పట్టించుకుంటేనా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారులు, మూల మలుపులు, గ్రామాల శివారులలో గుంతుల పడ్డాయి. మినీ జాతర సమీపిస్తుంది. ప్రతి రోజు భక్తుల రద్దీ పెరుగుతుంది. పొరుగు రాష్ట్రమైన ఛత్తీష్‌ఘడ్, ఝార్కాండ్, మధ్య ప్రదేశ్ లే కాకుండా పొరుగు దేశాల పర్యాటకులు వాహనాల్లో వస్తున్నారు. ఆర్టీసీ వై జంక్షన్ పరిసరాలలో చెట్ల కిందనే విడిది చేసి వంటా వార్పు చేస్తున్నారు. పస్ర నుండి వచ్చే భక్తులు నార్లాపురం, చింతల క్రాస్ వద్దనే చె ట్ల కింద విశ్రాంతిగా ఉంటుందని వాహనాలు నిలుపుకుని భక్తి భావాన్ని చాటకుంటున్నారు. తిరుగు ప్రయాణంలో చీకటి కావడం మూలంగా గుంతలు పడిన రోడ్లపై వెళ్లడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మహా జాతర అనంతరం పెద్ద పెద్ద వాహనాలు వెళ్లడం మూలంగా రోడ్లు పాడై గుంతలు పడ్డాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆర్అండ్‌బి అధికారులు సందర్శించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందంటున్నారు. గుంతలు పడిన ప్రదేశాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. మినీ జాతర సమయం కూడా దగ్గర పడుతుంది. కానీ అధికారులకు చీమ కుట్టిన చందంగా కూడా లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఎక్కువగా భక్తులు తిరిగే ఏరియాల్లోనే రోడ్లు పాడై గుంతలు పడ్డాయి. ఇప్పటికైనా మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు. విషయమై ఆర్అండ్‌బి అధికారులను ప్రభాతవార్త వివరణ కోరగా మరమ్మతు పనులు చేయడానికి ఎవరూ రావడం లేదని, ప్యాచ్ వర్కెల టెండర్లు పెట్టామని డిఇ రఘువీర్ అన్నారు. కాంట్రాక్టర్‌లు ముందుకు రావడం లేదని తెలిపారు. ఇలా అయితే ఎ లాగని అడగడంతో మరోసారి ప్రయత్నం చేసి చూస్తామని తెలిపారు.

# నిరుపయోగ వస్తువులను ఉపయోగించుకోవాలి

**పకృతిలో ఏదీ వృధా కాదు,**
**నిరుపయోగ వస్తువు ఏదీ ఉండదు**
**జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్**




**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా విద్యాశాఖ సైన్స్ విభాగంలోని నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో వేస్ట్ టు వెల్త్, నిరుపయోగ వస్తువులను సద్వినియోగం చేసుకోవడం అనే అంశంపై జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ గ్రీన్ కార్ప్ ఎన్, జి,సి. రాష్ట్ర ప్రాజెక్టు అధికారి విద్యా సాగర్ హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు బాల్యదశ నుండే నిరుపయోగంగా ఉన్నటువంటి వస్తువులను సద్వినియోగం చేసుకోవడం ఎలా అనే దానిపై దృష్టి సారించి, విభిన్న ఆలోచనలు మరియు సృజనాత్మకత ద్వారా వాటిని సద్వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. తద్వారా నిరుపయోగ వస్తువులు వృధా కాకుండా ఉండటమే కాకుండా ప్రకృతి కాలుష్యం కాకుండా పరిరక్షించబడుతుందని వారు అన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ ప్రకృతిలో ఏది వృధా కాదు అని, నిరుపయోగ వస్తువు ఏదీ ఉండదు అని మనం చూసే కోణాన్ని బట్టి దాన్ని వినియోగించడం జరుగుతుందని, ప్రస్తుతం యువత ప్రతిదీ కొద్దిరోజులు వాడి తర్వాత వాటిని పడేయడం అలవాటుగా మారిందని అన్నారు. దీనిని మార్చుకొని ప్రతి వస్తువును దాని పనితనాన్ని బట్టి ఏదో ఒక చోట వినియోగించుకునేలా కృషి చేయడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని వారు అన్నారు. కార్యక్రమం విజేతలు: మొదటి బహుమతి మూడువేల రూపాయల నగదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసర విద్యార్థి ద్వితీయ బహుమతి 2000 రూపాయల నగదు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ బండారుపల్లి విద్యార్థులు తృతీయ బహుమతి వెయ్యి రూపాయల నగదు జడ్పీహెచ్ఎస్ మంగపేట విద్యార్థులు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల నోడల్ అధికారి కుందూరు సోమారెడ్డి, జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు శిర్ప సతీష్, డి సి ఈ బి సహాయ కార్యదర్శి విక్రం రాజ్, మండల విద్యా వనరుల కేంద్రం డాటా ఎంట్రీ ఆపరేటర్ విష్ణు తదితరులు పాల్గొనగా, న్యాయ నిర్ణయితలుగా జూనియర్ లెక్చరర్లు బిందు, గణపతి గార్లు వ్యవహరించడం జరిగింది.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**వెంకటాపురం(అర్బన్), ప్రభాతవార్త :** వెంకటాపురం మండల కేంద్రంలోని జరిగిన ఇందిరా గాంధీ జన్మ దిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిరణ్‌వర్మ ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం కొత్తగా పార్టీలో యువత ముందుకు వస్తున్న పరిణామాల నేపథ్యంలో వారిని కూడా ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ఎంత అవసరమని అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా మిఠాయిలు పంచి కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో వేల్పూరి సత్యం, యాసం రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావుల నాని, గుండెల రాజు, ఎన్నవల్ల వంశీ కుమార్, సువ్వా వెంకటేష్, పాండురంగారావు, తదితర యువ కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఏటూర్‌నాగారం వార్త**

# ఆత్మ రక్షణకు కుంగ్ ..ఫూ ఆర్ట్స్ దివ్య ఔషదం



**ఏటూర్‌నాగారం,** కొమరం భీం స్టేడియం గిరిజన భవన్ నందు రెడ్ స్టార్ కుంగ్ .ఫూ ఇండియా అసిస్టెంట్ చీఫ్ ఇంస్ట్రక్టర్ బ్లాక్ బెల్ట్‌థర్డ్ డాన్ పెనక సమ్మయ్య ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు బ్లాక్ బెల్ట్ ఇంస్ట్రక్చర్స్‌కు స్పెషల్ కోచింగ్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మంగళవారం కుంగ్ ..ఫూ స్టార్ గ్రాండ్ మాస్టర్, బ్లాక్ బెల్ట్ సెవన్త్ డాన్ గోల్డ్ మెడలిస్ట్ వెంకట్‌బాబు హాజరై ఇంస్ట్రక్చర్స్‌కు బ్లాక్, బెల్ట్స్‌తో పాటు సర్టిఫికెట్స్‌ను సోడె సాంబశివరావు, మంకిడి ఎర్రయ్య, పెనక ప్రభాకర్, మంకిడి సుధాకర్, నాగబోయిన వెంకటేశ్వర్లుకు ప్రధానం చేశారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ వెంకట్ బాబును ఘనంగా సన్మానించారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**..కాంట్రాక్టు ఉద్యోగులకు పిలుపు నిచ్చిన**
**అజ్మీరా పూల్ సింగ్ నాయక్.**



**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 19(ప్రభాతవార్త).** గిరిజన శాఖలో గత 24 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న వారిని తక్షణమే ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పిలుపునిచ్చారు. ఈ రోజు ఏటూరు నాగారం లోని గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల ఆవరణలో నవంబర్ 29న శాంతి యుత మాహా ధర్నా ,డిసెంబర్ 12 న జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరుతూ, కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ గిరిజన గురుకులంలో 491 మంది అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804 మంది గిరిజన సహకార సంస్థలో 94 మంది కాంట్రాక్టు పద్ధతి పై ఉద్యోగం చేస్తున్నారని వీరు గత 24 సంవత్సరాలుగా రెగ్యులర్ చేయాలని ఉద్యమాలు చేస్తూనే ఉన్నారని ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ గిరిజన కాంట్రాక్టు ఉద్యోగులను మోసం చేశాడని మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన వివరించారు. రాష్టంలో ఉన్న 2349 మంది గిరిజన కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చల ఎర్రయ్య, అమర్ సింగ్, హరి సింగ్, కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరంగల్ సభ సాక్షిగా రేవంత్ మాస్ వార్నింగ్





మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమం మా ఆడబిడ్డలకు అంకితమని పేర్కొన్నారు. మహిళలు మనసు నిండుగా తనను ఆశీర్వదించడం వల్లే ఇవాళ ఈ స్థానంలో ఉన్నానని స్పష్టం చేశారు. ఓరుగల్లు ఆడబిడ్డలకు మంత్రివర్గంలో ప్రముఖ స్థానం కల్పించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా మహిళా అధికారి శాంతి కుమారి ఉన్నారని, ఇద్దరు మంత్రులుగా కొండా సురేఖ, సీతక్క వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. టాటా బిర్లాలను తలదన్నేల రాష్ట్రంలో ఆడబిడ్డలను వ్యాపారస్తులుగా ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని చెప్పారు.

మీరు పూర్తిచేయలేదు కాబట్టే.. మేం కాళోజీ కళాక్షేత్రంను పూర్తి చేశామని వెల్లడించారు. వరంగల్ గడ్డపై రైతు డిక్లరేషన్‌తో తెలంగాణలో కాంగ్రెస్ రూపురేఖలు మారి పోయాయని తెలిపారు. ఓరుగల్లు పోరాటంతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. పనిచేసే వారి కాళ్లల్లో కట్టెలు పెట్టొద్దు.. వచ్చేసారి డిపాజిట్లు కూడా దక్కవు అని అన్నారు. వరంగల్‌ను హైదరాబాద్ కు ధీటుగా తీర్చి దిద్దాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అందుకే వరంగల్ అభివృద్ధికి దాదాపు ఆరువేల కోట్లు కేటాయించించామని, ఇది చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని ముఖ్యమంత్రి తెలిపారు. వరంగల్ అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ ఉత్తర అభివృద్ధి జరిగినట్లేనని చెప్పారు.

వరంగల్‌ను అభివృద్ధి చేసే వరకు నిద్రపోయేది లేదని, తెలంగాణ అభివృద్ధి కోసం 24 గంటలు పాటు కష్టపడుతానని పేర్కొన్నారు. పది నెలల్లో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛను పొందారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అదానీ, అంబానీ లకే పరిమితమైన సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసే స్థాయికి మహిళలు ఎదుగుతున్నారని తెలిపారు. పది నెలల్లో ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందారని గుర్తు చేశారు. రూ.500లకే ఆడబిడ్డలు గ్యాస్ సిలిండర్ పొందారని, దేశంలో ఎక్కడైనా రూ.500.లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారా? అని ప్రశ్నించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలనుకున్నారని, ఇందిరమ్మ ప్రభుత్వంలో 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామని. 22లక్షల రైతు కుటుంబాలకు రూ.18వేల కోట్లు 25 రోజుల్లో రుణమాఫీ చేసిన ఘనత మా ప్రభుత్వానిదన్నారు ఆనాడు భద్రకాళీ, సమ్మక్క సారక్క అమ్మవార్ల సాక్షిగా చెప్పానని, పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి తీరామని పేర్కొన్నారు. మిగిలిన రైతులందరికీ రుణాన్ని మాఫీ చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, ఆ మేరకు రుణమాఫీ చేసి తీరామని వెల్లడించారు.

### మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం...

ఈ వేదికగా మాట ఇస్తున్నా... మిగిలిన అందరికీ రుణమాఫీ చేసే బాధ్యత మాది. అని హామీ ఇచ్చారు. తల తెగిపడ్డా ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు మాట ఇస్తే తల తెగిపడినా మడమ తిప్పని నైజం మాదన్నారు.రాష్ట్రంలో 66 లక్షల 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారు అన్నారు.సోనియమ్మ మా అమ్మ.. నాలుగుకోట్ల తెలంగాణ బిడ్డలకు ఆమె అమ్మ.. అని తెలిపారు. కాళోజి కళా క్షేత్రాన్ని గొప్పగా నిర్మించామని పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం మంత్రి సురేఖ, ఎమ్మెల్యేలు నిత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ నగరానికి గొప్ప చరిత్ర ఉందని, కాకతీయ రాజుల ఏలిన రాజ్యమని, వేయి స్తంభాల గుడి, రామప్ప ఆలయం ఇతర ప్రముఖమైన చరిత్ర ఉందని పేర్కొన్నారు. గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వరంగల్ అభివృద్ధి కోసం తాను నిద్రపోను.. అధికారులు, మంత్రులను సైతం నిద్ర పోనివ్వనని శపథం చేశారు. మమ్మునూరులో ఎయిర్ పోర్టు నిర్మాణంతో వరంగల్ దశ దిశ మారుతుందని పరిశ్రమలు అందుబాటులోకి వస్తాయని దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మహారాష్ట్రలో ప్రతి 100 కిలోమీటర్లకు ఒక ఎయిర్పోర్ట్ ఉన్నదని, తెలంగాణలో మాత్రం ఒక హైదరాబాదులోనే ఉందని తెలిపారు. తెలంగాణలోని కొత్తగూడెం, ఆదిలాబాద్, రామగుండం ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్ల నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వశక్తి సంఘాల అభివృద్ధి కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగిస్తామని పేర్కొన్నారు.ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అత్యధికంగా వరి పంట పండిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఏ దేశంలో పండుగ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పండని విధంగా 65 లక్షల ఎకరాల్లో కోటి 53 టన్నుల వరి ధాన్యం పండిందని ఇది తమ ప్రభుత్వ ఘనతని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు చెక్కులను అందజేశారు.













# జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలు మంత్రి సీతక్క

## ములుగు జిల్లా కేంద్రంలోని లైబ్రరీని త్వరలోనే మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం

## గ్రంథాలయంలో చదువుకొని ఉపాధ్యాయ కొలువులకు ఎంపికైన తొమ్మిది మందిని సన్మానించిన సీతక్క

**ములుగు, నవంబర్ 19, ప్రభాతవార్త :**

జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని , ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క , బానోత్ రవిచందర్ , జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి హాజరై గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించి, నూతన టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని , బ్యాంకులను జాతీయ చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని వారు చేసిన సేవలను మంత్రి సీతక్క కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యాలయం తో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని బడి ద్వారా మన బతుకులు కుటుంబాల భవిష్యత్తు , దేశ భవిష్యత్తు కూడా బడిలోనే నిర్మితం అవుతుందని అదేవిధంగా గ్రంథాలయాల ద్వారా జ్ఞానం లభిస్తుందని తెలిపారు. గ్రామాలలో ఉండే గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు జ్ఞానవంతులు అవుతారని వారితోపాటు యువతకు ఉపాధి ఉద్యోగాలలో రాణించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే కేవలం 10 నెలల కాలంలో 54,000 మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఈ గ్రంథాలలో చదివినటువంటి యువత కూడా తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రంథాలయం యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పుస్తకాలు గాని ఇక్కడ వాతావరణం మరిత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ లైబ్రరీ గా రూపొందించడంలోనే భాగంగా ఈరోజు ఆ టాయిలెట్స్ నిర్మాణం అదేవిధంగా ఈ గ్రంథాలయ స్థలాన్ని కూడా సర్వే చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించడం చుట్టూ చెట్లు కూడా నాటాలని అధికారులకు సూచించారు.అదే విధంగా ములుగు టౌన్ కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని త్వరలోనే ప్రస్తుతం బస్ స్టేషన్ ఆవరణలోనే మోడల్ బస్టాండ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని గత వర్షాకాలం వల్ల పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని స్థానిక యువత నిరుద్యోగులు ఎంతగానో ఉపయోగించుకుంటున్నారని , గత కొద్దిరోజుల క్రితం గ్రంథాలయ పర్యవేక్షణకు వచ్చిన సమయంలో అనేకమంది యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే వారికి మధ్యాహ్నం భోజనం అందించడం చాలా సంతోషకరమైన విషయం అని పోటీ పరీక్షల్లో ఇక్కడ చదువుకున్న వారు ఉద్యోగాలు సాధించడం మరి ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా త్వరలోనే తీర్చిదిద్దడం జరుగుతుందని పాఠకులకు కావలసిన నూతన పుస్తకాలు ఉపాధి విద్య ఉద్యోగాలకు అవసరమయ్యే వనరులను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారిదేవరాజ్, డి డబ్ల్యూ ఓ శిరీష పాల్గొన్నారు.



# కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం**

**రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :** పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను, రైతులను కార్మికులను ప్రజలను దోచుకునే పద్ధతులను రాజకీయాలకతీతంగా ఐక్యంగా ప్రతిఘటించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు కార్మిక సంఘాల జిల్లా బాధ్యులు ముక్కెర రామస్వామి గన్నారపు రమేష్ నర్ర ప్రతాప్ అక్కనపెల్లి యాదగిరి రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి మొగిలి ప్రతాపరెడ్డి సుధమల్ల భాస్కర్ ఇంద్రసేనారెడ్డి ఎంఎ పాషా లు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే నవంబర్ 26న వరంగల్ పట్టణంలో జరిగే భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఎస్కే ఎం జిల్లా కన్వీనర్ కుసుం బాబాబూరావు, ఐఎఫ్టియు జిల్లా బాధ్యుడు గంగుల దయాకర్ అధ్యక్షతన అబ్బని కుంటలోని రైతు భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే రైతులను కార్మికులను కూలీలను విస్మరించి ప్రజలకు చెందాల్సిన సంపదను పెట్టుబడుదారులతో చేతులు కలిపి దోచుకుం టున్నారని ఈ క్రమంలో రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా మూడు నల్ల చట్టాలను అలాగే కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి నియంతృత్వ పద్ధతుల్లో పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. అందుచేత గత ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ బలాన్ని కుదించిన కనీస గుణపాఠం రాలేదని ఇలాంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా కార్మికులు రైతులు కూలీలు ఐక్యంగా పోరుబాట పట్టి ముందుకు సాగుతున్నారని అందులో భాగంగానే చారిత్రాత్మక ఢిల్లీ రైతాంగ ఉద్యమం నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బిజెపి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేలా ఈ నెల 26న దేశవ్యాప్తంగా ఐదు వందల జిల్లాలలో భారీ నిరసన ప్రదర్శనలు ఆందోళనలు జరుగుతున్నట్లు ఈ క్రమంలో వరంగల్ పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి నిరసన తెలియజేస్తామని తెలిపారు. కార్మికులు రైతులు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను తక్షణమే అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మిక రైతు సంఘాల నాయకులు కాసు మాధవి సుంచు జగదీశ్వర్ మాలోత్ సాగర్ ఐతం నగేష్ జి ఓదేలు హసీనా యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## ప్రాణాపాయ స్థితిలో ఉన్నా నాకొడుకును ఆదుకొని రక్షించండి



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** హన్మకొండలోని వి ఎం అర్ పాలిటెక్నిక్ కాలేజీలో ఈసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎల్ సుమన్ కాలేజి దగ్గర బైక్ ప్రమాదం జరుగగా అతని తలకు తీవ్రగాయాలు కాగా అతని పరిస్థితి విషమ్మించడముతో హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చేర్పించగా 4 నాలుగు లక్షలుఖర్చు అవుతుందని డాక్టర్లు తెలుపగా తల్లి తండ్రి వసంత .తుకారాం.ఆవేదనకు గురైనారు రెక్కాడి తే డొక్కరినిండానీ కుటుంబం మాదని అంత డబ్బు లేదని కుమారుణ్ణి ఆదుకోవాలని తల్లి తండ్రి మీడియాకు వివారించారు. సుమన్ ది స్వంత గ్రామం హనుమంతపురం నర్మెట్ట మండల నికి చెందిన వారు ఫోన్ 6305091693కి ఫోన్ పే గాని గోగుల్ పెగాని సహాయం చెయ్యగలరని వారి తల్లి తండ్రి తోటి మిత్రులు వేడుకుంటున్నారు.

# ఘనంగా సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చ్ 115వ వార్షికోత్సవం

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**



వరంగల్ నగర పరిధిలోని 25వ డివిజన్ మండిబజార్ నిజాం పూర్ లో గల సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చ్ 115వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా స్పీకర్ దైవజనులు రెవ"డా"సంగాల పాల్సన్ రాజ్, రెవ"డా" గోపు జయప్రకాష్ తోపాటు స్థానిక సంఘ కాపరి శ్రీ.డ్ర్సు. వినయ్ కుమార్, ప్రెసిడెంట్ పి.ఆర్. విజయ్ కుమార్, సెక్రెటరీ జె.జె.విల్సన్, ట్రెజరర్ జే.ఎన్. శ్రీనివాస్ విచ్చేయగా వారిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను శ్యామ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు స్థానిక సంఘ కమిటీ పుష్పగుచ్ఛలతో స్వాగతం పలికి పూలమాలలతో సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో జన్ను కరుణాకర్ ,జన్ను రవి, యూత్ నాయకులు స్థానిక పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనగా ఈ వార్షికోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్థానిక సంఘ కమిటీ వారి పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం సభకు మహిళా సోదరి మణులు



**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో మహిళా సంఘ ప్రతినిధులు నాయకులు వరంగల్ లో జరుగు తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ సభకు తరలి వెళ్ళినట్లు మహిళా సంఘాల ప్రతినిధులు తెలిపారు అనంతరం భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళ నాయకులతోపాటు ప్రజాప్రతినిధులు హాజరై సంబరాలు చేసుకున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఇందిరా జయంతి వేడుకలు

**భీమదేవరపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త:** మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో ఇందిరా జయంతి వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజున కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఇందిరా జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించిన అనంతరం కేక్ కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో చరిత్ర సృష్టించిన మహిళ నేతగా ఉక్కు మహిళగా పేరు గడించి గారాబీ హటావో నినాదం తో దేశ ప్రజలందరినీ తన వైపు తిప్పుకొని విధంగా రాజకీయ ఎత్తుగడలు వేసి చిత్తు చేశారని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు చిట్టపల్లి ఐలయ్య చంద్రశేఖర్ గుప్తా ఊస కోయిల ప్రకాష్ రామచంద్రం డబ్బు శంకర్ పోగుల శ్రీకాంత్ తదితరకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞాపికను బహుకరించిన మడిపెల్లి కృష్ణ



**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్** :హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా పాలన మహిళా శక్తి విజయోత్సవ సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు కొండా సురేఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపెల్లి కృష్ణ గౌడ్.. కలిసి భద్రకాళి అమ్మవారి కాకతీయ కళాతోరణంతో కూడిన జ్ఞాపికను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు బొల్లం శివ తోపాటు ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కొండా దంపతులు

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రజా పాలన విజయోత్సవ సభకు హన్మకొండకు విచ్చేసిన సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు సరదాగా కాసేపు ముచ్చటించుకున్నారు. వరంగల్ నగరానికి సంక్షేమ వరాలజల్లు కురిపించి ప్రత్యేకంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ఎంతో నిబద్ధతతో కృషి చేసినందుకు గాను కొండా మురళి సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్క (మంత్రి కొండా సురేఖ) పట్టు వదలకుండా ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం తపించినందు వల్లే తాను ఎయిర్ పోర్ట్ ఏర్పాటు కోసం మడమ తిప్పకుండా కృషి చేసి సాధించినట్లు సీఎం తెలిపారు. త్వరలో ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొండా దంపతులకు



సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నగర మేయర్ గుండు సుధారాణి, సీఎం గౌరవ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్య నేతలు ఉన్నారు.

# సీఎంకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన నగర మేయర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నగర పర్యటనలో భాగంగా మంగళవారం హనుమ కొండకు విచ్చేసిన నేపథ్యం లో హయ గ్రీవ గ్రౌండ్ లో హెలిపాడ్ వద్ద సిఎం కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన నగర మేయర్ గుండు సుధారాణి. అనంతరం కాళోజి కళాక్షేత్ర ప్రారంభోత్సవం తో పాటు కళాక్షేత్ర ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాళోజి కాంస్య విగ్రహ ఆవిష్కరణ నగరాభివృద్ధికి చెందిన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో



పాల్గొనడం తో పాటు కాళోజీ జీవిత విశేషాలతో కూడిన ఫోటో ఎగ్జిబిషన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కాళోజి జీవిత చరిత్ర పై రూపొందించిన డాక్యుమెంటరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరై వీక్షించిన మేయర్.

# ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలోని సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రిన్సిపల్ సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్ డా.చంద్రశేఖర్‌రెడ్డి జనగామ జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ లతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఎంతమంది రైతుల ధాన్యం కొనుగోలు చేశారు. ఓపీ ఎంఎస్‌లో ఎంతమంది రైతుల వివరాలు నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రంలో 75మంది రైతులకు గాను 69మంది రైతుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు



పంపడం జరిగిందని, అదేవిధంగా 69మంది రైతుల వివరాలు ఓపీఎంఎస్ లో నమోదు చేయగా ఆయా రైతుల ఖాతాల్లో డబ్బు జమ అయ్యిందని కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జి వివరించారు. కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం కుప్పలను ప్రిన్సిపల్ సెక్రటరీ కలెక్టర్‌తో కలిసి తేమశాతం, తూకం వేయడాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఉన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియచేశారు. ఈకార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, వ్యవసాయ శాఖ అధికారులు, డీఎస్‌ఓ సరస్వతి, డీటీసీఎస్ శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈఓ రాంమోహన్ రైతులు పాల్గొన్నారు.

## సేవాలాల్‌సేన మండల మహాసభ కరపత్ర ఆవిష్కరణ

తరిగొప్పుల, నవంబరు 19 ప్రభాతవార్త :



సేవాలాల్‌సేన మండల అధ్యక్షుడు సభావత్ అల్పతి నాయక్ ఆధ్వర్యంలో మండల మహాసభ కరపత్రాలు మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. ఈనెల 23న శనివారం అమర్ గడ్ క్షేత్రం, జాలుబాయ్ తండా జ్వాలాముఖి దేవాలయం, సేవాలాల్ మహారాజ్ ఆలయ సమీపంలో జరగబోయే మహాసభకు పెద్దసంఖ్యలో గిరిజనలు పాల్గొని విజయవంతం చేయాలని అల్పతినాయక్ పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్ మాట్లాడుతూ బంజార జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, జాతి మనుగడతోపాటు యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతీ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్నిరంగాల్లో సముచిత స్థానంకల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భూక్య జూంలాల్‌నాయక్, మండల ప్రధాన కారనయదర్శి గుగులోతు ప్రవీణ్‌నాయక్, విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు అనిల్ చౌహాన్, భూక్య జాను, రవి, సక్రు, రాజశేఖర్,గోవింద్, జాటోతు రాజు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సదస్సు

పాలకుర్తి, నవంబరు 19 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో వీహెచ్‌పీఎస్ పాలకుర్తి నియోజకవర్గ సదస్సు కేంద్రంలోని గౌడ సంఘం కమ్యునిటీ హాల్‌లో వీహచ్‌పీఎస్ మండల సీనియర్ నాయకులు దిండిగల వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలెపాక శంకర్‌పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు ఆరువేలకు పెన్షన్‌పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులకు రూ.4వేలకు పెన్షన్ పెంచాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా కూడా వికలాంగులవైపు కన్నెత్తిచూడడం లేదన్నారు. ఈనెల 26న నియోజకవర్గంలో ఉన్న వికలాంగులందరూ చలో హైదరాబాద్, ఇందిర పార్కు వద్ద జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కున్‌సోతు రెడ్డినాయక్, మండల నాయకులు కోతి శ్రీనివాస్, శోభ, వెంకటేశ్, ఇబ్రహీం, సంధ్య, ఉప్పలయ్య, సోమన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :

మద్యానికి బానిసై భర్తను భార్య మందలించినందుకు క్షణికావేశంలో గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొన్నె గ్రామంలో జరిగింది. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన అచ్చిన బీరయ్య (70) కొంతకాలం నుంచి మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఇంటివద్దనే ఉంటున్నాడు. ఈనెల 4వ తేదీన భార్య కొమురమ్మ పెద్దకుమారుడు వద్దకు హైదరాబాద్‌కు వెళ్లగా బీరయ్య ఇంటివద్దనే ఉండి మద్యం మత్తులో తన భార్య మందలించినందుకు గడ్డిమందు తాగి పడుకోగా అది గమనించిన అతడి చిన్నకుమారుడు చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించాడు. రెండురోజులు చికిత్స అనంతరం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుత మంగళవారం మరణించాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో కార్మికుల హామీలను అమలుచేయాలి


బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :



ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఏడాదికి 12వేలు అందిస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు యాకూబ్‌పాషా అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆటోకార్మికులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటోకార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామనే హామీలను నిలబెట్టుకోవాలని, ఉచిత బస్సుల ప్రయాణం వల్ల కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఆటోకార్మికులుగా జీవనం గడుపుతున్న ఆటోకార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేసి ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్మికులు అందె దివాకర్, అందెరాజు, లక్ష్మణ్, కనకయ్య, సురేష్, రవి, సిద్దులు, కుమార్, రమేష్ పాల్గొన్నారు.

## విజయోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, నవంబరు 19 ప్రభాతవార్త :



హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో ప్రజాపాలన విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనన్ను సీఎం రేవంత్‌రెడినడ సభకు జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వంద వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, జిల్లెల దయాకర్‌రెడ్డి, మాసపేట రవీందర్‌రెడ్డి, బాలకిషన్, ఆముదాల మల్లారెడ్డి, ఇజ్జగిరి రాములు, పిన్నింటి నారాయణరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, దాచెపల్లి నర్సింగరావు, ఎండి.మసూద్, అల్వాల ఎల్లయ్య, బాలరాజు, గంగం బుచ్చిరెడ్డి, గుర్రపు బాలరాజు, భాస్కర్, కరుణాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మహాత్మాచారి, హరీష్, రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, కొండస్వామి, రామదాసు, యాదగిరి, పోషయ్య, కర్ణాకర్ పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కి స్వాగతం పలికిన కలెక్టర్

జనగామ టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ టు చీఫ్ మినిస్టర్ డాక్టర్ చంద్రశేకర్‌రెడ్డిని మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌లు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా మొక్కను అందచేశారు. ఈసందర్భంగా జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును వారు వివరించారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మైనార్టీ విద్యార్థి

జనగామ, నవంబరు 19 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియ్ కళాశాల బాలుర-1 విద్యార్థి రాష్ట్ర స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఎస్‌జీ ఎఫ్ఐ అండర్ -19 విభాగంలో ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన సెపక్ తక్రా క్రీడలో మైనార్టీ కళాశాల విద్యార్థి ఎం.శ్రీశాంత్ రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి గోల్డ మెడల్‌ను సాధించాడు. ఈ సందర్భంగా జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌బాబు, కోఆర్డినేటర్ ఐ వీరస్వామి, అధ్యాపక బృందం పీడీ జె.రాజు తదితరులు విద్యార్థిని అభినందించారు. ఈసందర్భంగా రవీందర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని కోరారు.

## ప్రజాపాలనకు బయలుదేరిన బస్సులు

### -జెండా ఊపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, నవంబరు 19 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరగనున్న ప్రజాపాలన విజయోత్సవ సభకు మండలకేంద్రం నుంచి తరలుతున్న బస్సులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్, మహిళా సంఘాల నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాగ్రంథాలయ చైర్మన్ ఇంట్లో చోరీ

రఘునాథపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త :

హైదరాబాద్ వరంగల్‌జాతీయ రహదారి రఘునాథపల్లి మండలకేంద్రంలోని మాజీ జడ్పీటీసీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు ఇంట్లోసోమవారం రాత్రి చోరీ జరిగింది. రాంబాబు హన్మకొండ జిల్లాకేంద్రంలోకుటుంబంతో నివాసం ఉంటున్నారు. ప్రతీరోజు రఘునాథపల్లి వచ్చి రోజుమాదిరిగానే ఇంటికి తాళంవేసి వెళ్లారు. దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో చొరబడి విలువైన టీవీ, ఇతర విలువైన పేపర్లను ఎత్తుకెళ్లినట్లు రాంబాబు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ నరేష్‌యాదవ్ వచ్చి పరిశీలించారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

నర్సంపేట, నవంబర్ 19,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం మనదేశ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికారి ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్ రావు పాల్గొని మాట్లాడుతూ మన దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకొని మన దేశానికి నాలుగు సార్లు ప్రధానిగా ఇందిరా గాంధీ ఎన్నికయ్యారు అని అన్నారు. మన దేశంలో పేదరిక నిర్మూలనకు గరీబీ హటావో అనే నినాదాన్ని ఇచ్చి సామాజిక, ఆర్థిక సమానత్వానికి ఇందిరా గాంధీ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ మసూద్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, కొలువుల వెంకటేశ్వర్లు, మాజీ వార్డ్ నెంబర్ పేరం బాబురావు, మెరుగు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం భారతరత్న, భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ, స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి తొలి మహిళా ప్రధానిగా పనిచేసి, ఉక్కు మహిళగా పేరు తెచ్చుకొని ప్రపంచంలోనే అత్యుత్తమ పరిపాలన అందించి గొప్ప రాజనీతిజ్ఞురాలుగా ఇందిరా గాంధీ నిలిచారని అన్నారు. భారత దేశంలో రాజభరణాలను రద్దు చేసి బ్యాంకులను పేద ప్రజల కోసం జాతీయం చేసినటువంటి గొప్ప వ్యక్తి అని గరీబీ హఠావో నినాదంతో దేశ ప్రజల పేదరికం పారదోలిన సాధ్వికురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, లావుడియా తిరుమల నాయక్, చల్లా పాపిరెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, కొత్తకొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...:** నల్లబెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోతు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమరారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి కదుర్ కటయ్య, నాయకులు నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని మహేష్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, డగాలా కృష్ణ, మర్రి రాజు, ఎండి హస్సన్, భిక్షపతి, ఎండి అక్బర్, రాజ్ కుమార్, అంగోతు రఘు, కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం

నల్లబెల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త




ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సమస్యలను చెప్పుకునే స్వేచ్ఛ లేదని సర్పంచుల సంఘం, రిజర్వాయర్ వ్యతిరేక పోరాట కమిటీ ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా మంగళవారం వరంగల్ పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రిజర్వాయర్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని మెమోరండం ఇవ్వడానికి కూడా స్వేచ్ఛ లేదని, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు గురించి శాంతియుతంగా మెమోరండం ఇవ్వడానికి కూడా స్వేచ్ఛ లేదన్నారు. అలాగే సర్పంచ్ల పెండింగ్ బిల్లులను అధికారంలోకి వస్తే తొందర్లో చెల్లిస్తామని ఎన్నికల ప్రచారంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం సర్పంచ్‌ల యొక్క బాధలను సమస్యలను వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదన్నారు. ఏది ఏమైనా ఎన్ని అరెస్టులు చేసినా మా పోరాటాన్ని ఆపేది లేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే సమస్యలు అడుగుతుంటే బిల్లులు అడుగుతుంటే సమాధానం చెప్పక అక్రమంగా అరెస్టులు చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలో బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ఉదయమే మండల గిరిజన నాయకులు బోడ మురళీ నాయక్, మూడు రమేష్‌లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడదామన్నారు.

## ఉప్పరపల్లి పాఠశాలకు ఎన్ఆర్ఐ చేయూత

చెన్నారావుపేట,నవంబర్ 19, ప్రభాతవార్త



మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్నారై చేయూతన ందించారు. గ్రామానికి చెందిన అందె యాదగిరి అనే వ్యక్తి ప్రభుత్వ బడిలో చదివి అమెరికాలో ఉన్నత ఉద్యోగంలో స్థిరపడ్డారు. కాగా ఉన్న ఊరు కన్నతల్లి మాదిరిగానే బాల్య విద్యాభ్యాసం చదివిన పాఠశాలపై మమకారంతో ముందుకు వచ్చారు. సంక్షేమ కోసం నగదు రూపాయలు 20వేలతో పాటు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయులు సమాజం కలిసి పనిచేయాలని పాఠశాల పురోగభివృద్ధిలో దాతల సహకారం అవసరమని, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలకు గతంలో 20వేల రూపాయల విరాళాలను అందె యాదగిరి ఇచ్చారని, నేడు ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు ఇస్తానని ప్రకటించడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా దాత యాదగిరి, వారి తండ్రి అందె లక్ష్మయ్యను హెచ్ఎం ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పులి దేవేందర్ సునీత, రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయునాలు వీరగోని స్వప్న, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు ఆకర్షించాయి.

## సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శిగా స్వామి

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శిగా మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన నమీన్ల స్వామి ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన నెక్కొండ, పర్వతగిరి, చెన్నారావుపేట మహాసభలో ఏరియా నూతన కమిటీని ఏకగ్రీవంగా 11 మందితో ఏర్పడిన కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులుగా పరికి మధుకర్, మొగులోజు శారద, పెరమాండ్ల అమరేందర్ రెడ్డి, ఏనుగుతుల నరేష్, మొగిలి జనార్ధన్ రెడ్డి, మాదాసి యాకోబ్, జిల్లా రమేష్, బొడ్డు రవి, లింగాల మల్లయ్యలను వరంగల్ జిల్లా పార్టీ కార్యదర్శి చింతమల రంగయ్యలు నియమితులయ్యారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రజా పాలన సభకు భారీగా తరలిపోయిన కాంగ్రెస్ శ్రేణులు

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



ప్రజాపాలన సందర్భంగా వరంగల్‌లో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభకు నర్సంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభకు హాజరవుతున్నందున సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మూడు రోజుల ముందే ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గం నుంచి పదివేల మందిని తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నర్సంపేట డివిజన్‌లోని 6 మండలాల నుంచి పార్టీ బాధ్యులు కాంగ్రెస్ కార్యకర్తలను తరలించారు. మహిళల కోసం ప్రత్యేక బస్సులు కేటాయించగా కార్యకర్తలు తావెరాలో, జీబులు, ట్రాలీలలో వెళ్లారు, నర్సంపేట పట్టణం నుంచి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్‌ల ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు సభకు వెళ్లారు.

## యువతకు భారతీయ జనతా పార్టీలో పెద్దపీట

### -జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

యువతకు భారతీయ జనతా పార్టీలో పెద్దపీట వేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణలో ఖానాపురం మండల అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఖానాపురం మండలం గొల్లగూడెం తండా నుండి లవన్ నాయక్ ఆధ్వర్యంలో పూల్ సింగ్, బన్నీ, అజిత్, లోకేష్, గణేష్, కుమార్, సురేష్, సతీష్, మోహన్, వంశీ మరియు సుభాష్ అలాగే వీరితో పాటు ఇంకా 25మంది జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి యువతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి, రాష్ట్రం జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి ఆకర్షితులై యువత భారతీయ జనతా పార్టీ వైపు రావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రరారెడ్డి నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, తవుటు రమేష్, ఖానాపురం మండల నాయకులు రాదారపు అశోక్, సహదేవ్, మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్‌గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువ మోర్చ మండల చెన్నారావుపేట అధ్యక్షులు కొనకటి నవీన్‌రెడ్డి, పార్టీ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా విజయోత్సవ వేడుకలను ముమ్మరంగా నిర్వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**-కళాయాత్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ సాంస్కృతిక సారధి(టీఎస్సెస్) కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ మరియు సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేది నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కళాయాత్ర వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు నిర్వహణకు తయారు చేస్తున్న షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్, కళాకారులు తమ ఆటా..పాటలు ద్వారా అవగాహన కల్పించడ ఈ కళాయాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. కనీసం గంటన్నర పాటు ప్రతి కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజల శ్రద్ధ ఆకర్షించేలా ప్రదర్శనలతో ప్రణాళిక రూపొందించామని అట్టి ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు. టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలి ప్రజాపాలన కళాయాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామపెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏదేని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, పరిశ్రమల శాఖ జీఎం. సిద్ధార్థ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, టీఎస్సెస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## భూపాలపల్లి ఏరియా ఐఎన్‌టియుసి కార్యాలయం ఇంచార్జీగా శ్రీనివాసరెడ్డి

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా ఐఎన్‌టియుసి కార్యాలయం ఇంచార్జీగా కేఎల్‌పికి చెందిన కంకల శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ ఆ యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొంత కాలంగా ఐఎన్‌టియుసిలో కీలకంగా పనిచేస్తున్న కంకల శ్రీనివాసరెడ్డి సేవలను గుర్తించిన అధిష్టానం భూపాలపల్లి బ్రాంచీ కార్యాలయం ఇంచార్జీగా నియమించటం జరిగింది. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం ప్రకటించారు. తన నియాకమంకు సహకరించిన జాతీయ అద్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇంధిరాగాంధీ 107వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో మంగళవారం ఉత్సవాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇంధిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరు కాగా డీసీసీ అద్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, డీసీసీ మెంబర్ చల్లూరి మధు హాజరయ్యారు. అనంతరం దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను ఎంఎల్ఎ గండ్ర వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, సజ్జనపు స్వామి, నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, ఐఎన్‌టియుసి వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి, అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం సెక్యూరిటీ భూపాలపల్లి సందర్శన

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*

సింగరేణి జీఎం సెక్యూరిటీ లక్ష్మినారాయణ, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్‌రెడ్డితో కలసి మంగళవారం పలు ప్రాంతాలను సందర్శించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 03, డిజిల్ బంక్, చెక్ పోస్ట్, విటీస్, ఎస్‌వీఈసి క్యాంపు తదితర ప్రాంతాలను పరిశీలన చేశారు. అనంతరం జీఎం కార్యాలయంలో జీఎం సెక్యూరిటిగా పదవి బాద్యతలు చేపట్టిన అనంతరం తొలి సారిగా భూపాలపల్లి ఏరియాకు వచ్చిన సందర్భంగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ మారుతి, ఎస్టేట్ ఆఫీసర్ సాగర్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ పోషమల్లు, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇంధిరాగాంధీ 107వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి ఆద్వర్యంలో మంగళవారం ఉత్సవాలు నిర్వహించారు. బ్రాంచీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇంధిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, బ్రాంచీ నాయకులు కుడుదుల శంకర్, శ్రీకాంత్, కొలిపాక నర్సింగరావు, చేరాలు, సమ్మిరెడ్డి, మంద శ్రీనివాస్, చీర్ల రాజేష్, కృష్ణ, గట్టురాజు, బేరి రాజయ్య, రాయమల్లు, రాజం, గందం సంతోష్, రఘురెడ్డి, శ్రీనివాస్, శ్రావణ్, ఈ మల్లేష్, మాతంగి రమేష్, నాగరాజు, సాయి, కంకల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలను ఎత్తివేయాలని సీఐటియు జాయింట్ సెక్రటరీ ఆకుదారి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూపాలపల్లి ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేసి తక్షణమే ఆర్టీసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్టీలను నియమించాలని కోరారు. ఆర్టీసి కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేయటం కోసం గత ప్రభుత్వం ఆంక్షలు విధించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి సుభాన్, సిహెచ్ రవికుమార్, సమ్మయ్య, పుష్ప, రవికుమార్, ఉమ, ఆజారుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ స్థల పరిశీలన

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి ఆద్వర్యంలో నిర్మించతలపెట్టిన బిఆర్ అంబేద్కర్ విగ్రహ స్థలంను మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్‌రెడ్డితో పాటు సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంతోని నాగేశ్వర్‌రావు పరిశీలన చేశారు. అంతకుముందు భూపాలపల్లి ఏరియాకు నూతనంగా బదిలీపై వచ్చిన జీఎం రాజేశ్వర్‌రెడ్డిని ఆంతోని నాగేశ్వర్‌రావు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అదే విధంగా ఆంతోని నాగేశ్వర్‌రావు తన కూతురు వివాహంకు హాజరు కావాలని లగ్నపత్రికను అందజేశారు. డీజీఎం సివిల్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ కే మారుతి, ఎస్టేట్ ఆఫీసర్ సాగర్, సీనియర్ పీఓ శ్రావన్‌కుమార్, అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు ఎంవి రావు, బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపే చక్రపాణి, కార్యదర్శి మండల శ్రీనివాస్, దాసారపు సంజీవరావు, పొనగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న జిల్లా స్థాయి అద్లేటిక్స్ పోటీల ఎంపిక

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*

జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ అద్లేటిక్స్ ఎంపిక పోటీలు ఈనెల 23న నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్లేటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఎంపిక పోటీలలో 8, 10, 12 సంవత్సరాల బాలబాలికలకు పలు రకాల పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో ఎంపికైన వారిని డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపటం జరుగుతుందన్నారు. ఈ ఎంపిక పోటీలకు క్రీడాకారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## అటవీశాఖ అధికారిని కలసిన సింగరేణి జీఎం

*భూపాలపల్లి, నవంబర్19, ప్రభాతవార్త*



అటవీశాఖకు చెందిన చీఫ్ కన్వర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ ప్రభాకర్‌ను మంగళవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పూలమొక్కను అందజేశారు. జీఎం వెంట జీఎం ఎక్స్‌ప్లొరేషన్ బి శ్రీనివాసరావు, ఏజీఎం శివనారాయణ, అడిషనల్ మేనేజర్ పోషమల్లు, ఎస్టేట్ ఆఫీసర్ సాగర్ ఉన్నారు.


# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్,నవంబర్19,ప్రభాతవార్త:* భారతదేశ తొలి ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ స్థానిక ఇందిరాగాంధీ సెంటర్‌లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన కోసం ఇందిరాగాంధీ ఎనలేనికృషిచేశారన్నారు. 1966నుండి 77వరకు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించి గరిబీ హఠావో నినాదంతో పేదల సంక్షేమంపై కృషిచేశారన్నారు. దేశాభివృద్ధిలో భాగంగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచంలో భారతదేశాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టారన్నారు. ప్రధాని హోదాలో ఎస్టిలకు



రిజర్వేషన్ కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దేశవ్యాప్తంగా ఇల్లు, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆమె చేసిన సేవలకు గాను భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నను కూడా ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వెంకట్‌నాయక్,



వీరభద్రం, ఆకుల రాజు, ఎం.డి హరుణ్, నాళ్ల నర్సింహరావు, లక్ష్మినారాయణ, నాజర్, జిలానీ, భూక్య లక్ష్మి, దేవి, విజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

## మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,నవంబర్19,ప్రభాతవార్త:* భారత దేశ తొలి మహిళా ప్రధాని, భారత రత్న స్వర్గీయ ఇందిరాగాంధీ భారతదేశానికి చేసిన సేవలు ఎన్నటికి మరువలేమని వారు చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కొనియాడారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధిగృహం ఆవరణలో భారీ కేక్ కట్‌చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఇందిరాగాంధీ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎం.డి తాజుద్దిన్, ఐలమల్లు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రాంలాల్, రవినాయక్, విజయనాయక్, అశోక్, ఖలీల్, అంబరీష, కృష్ణమూర్తి, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతి కార్యక్రమాల్లో రాణించాలి

*మహబూబాబాద్ రూరల్,నవంబర్19,ప్రభాతవార్త:* విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతి కార్యక్రమాల్లో రాణించాలని మహాత్మజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి.రాజేష్ అన్నారు. వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి 196వ జయంతి సందర్భంగా నేతాజి సేవా సమితి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక ప్రదర్శన పోటీల్లో సీనియర్ విభాగంలో ఎంజెబిసి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రన్సిపల్ రాజేష్ వారిని అభినందించారు.



## స్నేహితునికి ఆర్థికసాయం

*మరిపెడ,నవంబర్19,ప్రభాతవార్త:*



కిడ్నీ సమస్యతో బాధపడు తున్న దేవయ్యకు అతని చిన్ననాటి స్నేహితులు మంగళ వారం రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితె మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామానికి చెందిన పుల్లూరు దేవయ్య గత కొన్ని సంవత్సరాలుగా షుగర్, బిపి బాధపడుతున్నారు. ఇటీవల కిడ్నీ సమస్య కూడా రావడంతో వారానికి ఐదుసార్లు డయాలసిస్ చేస్తూ జీవించే పరిస్థితి లేదు. కుటుంబ పోషణ చేస్తూ మెరుగైన వైద్యం చేయించుకోలేక ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్న దేవయ్య అనారోగ్య పరిస్థితి తెలుసుకున్న 1987-88పదొవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్లపాటి మధు, అంబరీష, మారెడ్డి కరుణాకర్‌రెడ్డి, కృష్ణ, శ్రీను, శ్రీనివాస్, బషీద్ ఖాన్, శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట అభివృద్ధిపై పాలకుల వివక్ష

**-జిల్లాలో రిజర్వాయర్‌లు నిర్మించాలి**

**-జిల్లాలో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలి**

**-సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మానుకోట**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

*మహబూబాబాద్,నవంబర్19,ప్రభాతవార్త:* మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై పాలకులు తీవ్ర వివక్ష చూపుతున్నారని మహబూబాబాద్ సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం మున్సిపాలిటికేంద్రంలోని స్థానిక పెరుమాళ్ల జగన్నాధం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 16,17న డోర్నకల్ 3వ మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలు, తీర్మాణాలను వివరించారు. జిల్లాకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 500పడకల ఆసుపత్రిగా అప్‌గ్రెడ్ చేసి నూతన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి అక్కడకు మార్చాలని సూచించారు. జిల్లాలో రిజర్వాయర్‌లు నిర్మించాలని అదేవిధంగా పారిశ్రామిక కారిడార్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా విద్య, వైద్య, ఉపాది, ఉద్యోగ



రంగంలో తీవ్రంగా వెనుకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్ధకాలంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్, నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు మహబూబాబాద్ జిల్లాపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. గిరిజనులకు 40శాతం రిజర్వేషన్ ఉన్న మహబూబాబాద్ ప్రాంతంలో పూర్తిస్థాయిలో వైద్యసౌకర్యాలు అందడంలేదన్నారు. తల్లిపిల్లల ఆసుపత్రిని ఆదునికరించాలన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు లేరని ఆక్సిజన్ ప్లాంట్ పనిచేయడం లేదని డయాలసిస్ యంత్రాలు వచ్చినప్పటికీ వాటికి అనుగుణంగా ఏర్పాటు చేయకపోవడంతో రోగులకు సేవలు అందడంలేదని తద్వారా వారు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. అంగన్వాడి సెంటర్ల నుండి పిజి కళాశాల వరకు సొంత భవనాలు లేకపోవడం, సిబ్బంది కొరతతో విద్యపరంగా జిల్లా వెనుకబడిందన్నారు.

-ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో వచ్చిన వరదలకు నష్టపోయిన ప్రజలకు, రైతులకు పరిహారం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.అదేవిధంగా జిల్లాలో వందలాది చెరువులు, కుంటలు తెగడంలో రైతులకు పంటనష్టం భారీగా జరిగిందని కనీసం వాటి మరామత్తులు చేస్తే కనీసం త్రాగునీటికైనా ఉపయోగపడుతాయని అన్నారు. అనేక రోడ్లు కూడా తెగిపోవడంతో కొన్ని ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయని వాటిని మరామత్తులు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి మరామత్తు పనులు, చిన్నగూడూరు ఆకేరువాగుపై ఉన్న బ్రిడ్జి, ములకలపల్లి బ్రిడ్జి పనులను సత్వరమే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. వరదలకు ఇల్లుకూలిపోయిన నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

**బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలి:**బయ్యారం కేంద్రంగా ఉక్కు పరిశ్రమ నిర్మించినట్లైతే ప్రత్యక్షంగా 50వేల మందికి, పరోక్షంగా మరో 50వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రాంతం నుండి బ్రిటిష్ కాలంలో ముడిసరుకుకు ఉపయోగపడే ఇనుపరాయిని విదేశాలకు తరలించారని అదేవిధంగా ఆంధ్రలోని విశాఖ ఉక్కు కర్మాగారానికి బయ్యారం ఖనిజాన్ని తరలించారని గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి మహబూబాబాద్ జిల్లాను అణిచివేతకు గురిచేశారని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రభుత్వ భూముల్లో విస్తారంగా ఉన్న గ్రానైట్‌ను తప్పుడు సర్వే నెంబర్లతో ఇతర ప్రాంతాలకు తరలించారని మండిపడ్డారు.

180కోట్లతో రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక మీదుగా మల్యాల వరకు నిర్మాణం చేపట్టిన రోడ్డువెడల్పు పనులు నాలుగు సంవత్సరాలైనా పూర్తికాకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. రోడ్డు ప్రక్కన ఉన్న ఇండ్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వాహనదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 3సంవత్సరాలు కాలయాపన చేశారని, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినా ఎందుకు రోడ్డు వెడల్పు పనులు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. తక్షణమే రోడ్డు పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మానుకోట చుట్టూ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. గత దశాబ్ధకాలంలో ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ కూరగాయాల మార్కెట్‌ను వినియోగంలోకి తెచ్చి ఎవరికి కేటాయించిన గదులను వారికి అప్పగించి గాంధీపార్కులో ఉన్న కూరగాయాల మార్కెట్‌ను తరలించి పార్క్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అలువాల వీరన్న, కుంట ఉపేందర్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# ఇందిరా గాంధీ కృషి మరువ లేనిది

నెల్లికుదురు,నవంబర్(తొర్రూర్) 19,ప్రభాతవార్త

గరీబీ హటావో నినాదంతో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేదరికం నిర్మూలన కృషి చేశారని కాంగ్రేస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు.మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ప్రవేశపెట్టిన బ్యాంకుల జాతీయం,ఎస్సీ,ఎస్టీలకు భూమి పంపిణీ వంటి అనేక పథకాల ప్రవేశపెట్టి గిరజనులు,దళితుల



అభ్యున్నతికి కృషి చేశారు.ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధికి బాటలు వేశారన్నారు.ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళటా పేరుగాంచారని గుర్తు చేశారు.అనంతరం హన్మకొండలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభకు మండలం నుండి కాంప్రగస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లడంతో జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్,కిషన్ యాదవ్,ముద్దసాని సురేష్,వెంకన్న యాదవ్,వెలుగు మహేశ్వరి,బిజ్జాల అనిల్,యశోద తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ఫౌండేషన్ డే వేడుకలు

నెల్లికుదురు(తొర్రూర్),నవంబర్ 19



పట్టణ కేంద్రంలోని స్థానిక కెనరా బ్యాంకులో మంగళవారం బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బ్యాంకు వ్యవస్థాపకులు అమ్మెంబల్ సుబ్బారావు పాయ్,చిత్రపటానికి బ్యాంక్ మేనేజర్ బానోతు అశోక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ స్థాపించి నవంబర్ 19తో 119 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని పేర్కొంటూ సంవత్సర కాలం నుండి తొర్రూరు పట్టణ కేంద్రంలో కెనరా బ్యాంక్ సేవలను ప్రజలకు, వినియోగదారులకు, ఖాతా దారులకు అందించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ దేశంలో కెనరా బ్యాంక్ శాఖలు దాదాపు 9600 పైచిలుకు ఉన్నాయన్నారు.మా బ్యాంకు నుండి అన్ని రకాల లోన్లు పొందడానికి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. బ్యాంక్ సిబ్బంది భరత్,మహేందర్,ఖాతాదారులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సభకు బారీగా తరలిన పార్టీశ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీనాయక్

నెల్లికుదురు,నవంబర్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 'ప్రజాపాలన తొల విజయోత్సవ సభ'ను మాజీ భారత ప్రదాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని వరంగల్‌లో మంగళవారం నిర్వహిస్తున్న సభకు బారీ సంఖ్యలో మహిళలు మహబాద్ నియోజకవర్గం తరలిసభను విజయవంతం చేసెందుకు 20వేల మంది వెళ్ళినట్లు స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ తెలిపారు. అనంతరంఇనుగుర్తి,కేసముద్రం, నెల్లికుదురుతోపాటు వివిద మండలాల నుండి తరలివచ్చిన పార్టీ నాయకుల వాహనాలను రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్,జెల్ల వెంకటేష్, పెరుమాండ్ల మల్లేషం,యాకసాయిలు,రాజులతోపాటు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించిన కేజియా

నర్సింహులపేట,నవంబర్ 19,ప్రభాతవార్త



ఎస్‌జిఎఫ్ అండర్ 19 తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నర్సింహులపేట ఆదర్శ పాఠశాలలో ఫస్ట్ ఇయర్ బైపిసి చదువుతున్న విద్యార్థిని కైత కేజియను ఆ పాఠశాల ప్రిన్సిపల్ నర్సిరెడ్డి మరియు ఉపాధ్యాయుల బృందం మంగళవారం అభినందించారు.ఈనెల సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బ్రోంజ్ మెడల్ విజేతగా నిలిచినట్లు ఆయన తెలిపారు.ఈ క్రీడలకు పరోక్షంగా కృషిచేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనును అభినందించారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి : ఏఐపికెఎంఎస్

నెల్లికుదురు,నవంబర్ 19,ప్రభాతవార్త

ఎన్నికల ముందు వ్యవసాయ కూలీలకు జీవనభృతిగా ఏడాదికి రూ.12వేలు ఇస్తానని,నేటికి అమలు చేయకపోవడాన్ని నీరసిస్తే డిసెంబర్ 2న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టనున్న ధర్నా కార్యక్రమానికి బారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఏఐపికెఎంఎస్ జిల్లా అద్యక్ష,కార్యదర్శులు కా.బండపెల్లి వెంకటేశ్వర్లు,కా.ముంజంపల్లి వీరన్నలు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఏఐపికెఎంఎస్) అఖిల భారత వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా నవంబర్ 20నుండి25వరకు గ్రామాల్లో ప్రచారం,26నుండి 30వరకు తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు

## ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు

ఇనుగుర్తి, నవంబర్ 19,ప్రభాతవార్త



ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు గుద్దుకున్న తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భానోత్ వీరన్న 45 తండ్రి హనుమ వడ్లు ఆరపోయడానికి పరదాల కోసమై చిన్ననాగారం వెళ్తుండగా ఇనుగుర్తి నుండి ఎదురుగా వస్తున్న గూగులోతు రవి ఎదురుగా వస్తూ లైన్ తండా వద్ద ఢీకొన్నారని వీరన్న తలకు తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్ ద్వారా మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ హాస్పిటల్ ధరణికి తరలించినట్లు తెలిపారు ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించినచో ఇంతటి ప్రమాదం జరిగేది కాదని పలువురు చర్చించుకుంటున్నారు.

## కరాటే పోటీలో ప్రతిభ కనపరిచిన శ్రీనలంద విద్యార్థులు

నెల్లికుదురు(తొర్రూరు),నవంబర్19,ప్రభాతవార్త



అంతర్జాతీయ కరాటే పోటీలలో పట్టణ కేంద్రానికి చెందిన శ్రీనలంద విద్యార్థులు ప్రతిబ కనపరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ డబ్లూఎఫ్ఎస్‌కేఓ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోవాలో జరిగిన వరల్డ్‌కప్ అండర్ 13 సంవత్సరాల విభాగాల కరాటే పోటీలలో ఎం.లాస్యశ్రీకి మిటి సిల్వర్,కటా బ్రాంజ్ మేడల్ జి.శివకు మిటి గోల్డ్‌మేడల్ కటా సిల్వర్‌లు సాధించారు.అండర్ 9 క్యాటగిరిలో అన్విత్‌కు మిటి బ్రాంజ్,కటా సిల్వర్ మేడల్ సాధించడం జరిగిందని తెలిపారు.9,13 అండర్ విభాగాలలో ఇతర దేశాల క్రీడాకారులతో తలబడి బంగారం,బ్రాంజ్,సిల్వర్ పతకాలను సాధించడం హర్షనీయమని అన్నారు.విజయానికి ప్రోత్సహించిన పాఠశాల యజమాన్యానికి,తల్లిదండ్రులకు,విద్యార్థులకు అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు భవిష్యత్తులో రాష్టనికి,దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,పద్మాకర్,శివకోటేశ్వరరావు,డీన్ డి.యాకన్న, అశ్విని, పుష్ప,శ్వేతారెడ్డి,కరాటే కోచ్ ఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, తలిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు

నర్సింహులపేట,నవంబర్ 19,ప్రభాతవార్త



ఇందిరా గాంధీ స్ఫూర్తితో కాంగ్రెస్ శ్రేణులు దేశ ప్రగతిలో పునరంకితం కావాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేశానికి అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ ఆమె చూపించిన నాయకత్వం,దేశానికి అందించిన సేవల గురించి హర్షం వ్యక్తం చేశారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఆమె పాత్రను కొనియాడుతూ ఆమె ఆదర్శాలను కొనసాగించాలన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ,అలువాల శ్రీనివాస్,ఎరనాగి వెంకన్న,ఎండి మహబూబ్ ఖాన్ గుండాల బిక్షం,చిర్ర సతీష్,రేఖ అనిల్,కాస య్యాకయ్య,డాన్ యాకన్న,దోమల యాదగిరి,ఎండి మున్వర్,శ్రీనివాస్ రెడ్డి,దప్పుకాటి వెంకన్న,నరేష్, నగేష్,రవి,రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇందిరా జయంతి

ఇనుగుర్తి నవంబర్ 19, ప్రభాతవార్త



భారతదేశ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 107 వ జయంతి మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,దేవులపల్లి వెంకన్న,వల్లంల మురళి,డైరెక్టర్ కొట్టం మహేందర్ రెడ్డి,మీట్టు నాయక్,నాగెల్లి సుధీర్,కొట్టం చరణ్,ప్రశాంత్,రాములు,కొంతం ప్రభాకర్,కార్యకర్తలు పాల్గొన్నారు

## హామీలను నెరవేర్చడంతో విజయోత్సవం

నర్సింహులపేట,నవంబర్ 19.ప్రభాతవార్త.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది కనుకనే ప్రజాపాలన విజయోత్సవ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ తెలిపారు.మంగళవారం వరంగల్ లో ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్ళినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే హామీలను నెరవేస్తున్నట్లు ఆయన తెలిపారు.మిగిలిన హామీలను దఫ దాఫాలుగా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

## వార్షికోత్సవ వేడుకలో భక్తుల సందడి

*గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త*

గూడూరులోని షిరిడి సాయిబాబా గుడిలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలను భక్తి ప్రపత్తుల మధ్య నిర్వహించారు. ఈ వేడుక సందర్భంగా ఆరోజు ఉదయం నుండే సాయిబాబా గుడికి చేరుకున్న భక్తులు బాబాను దర్శించుకొని మొక్కుకున్నారు. స్థానికంగా షిరిడి సాయిబాబా గుడి నిర్మించి 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోజు కార్యక్రమాలను సుప్రభాత సేవతో ప్రారంభించగా యదావిధిగా బాబాకు హారతులు పట్టారు. వేడుకకు తరలివచ్చిన భక్తులు బాబా విగ్రహానికి పాలాభిషేకాలు నిర్వహించారు. మూడు గంటల పాటు కొనసాగిన అభిషేకాల ప్రక్రియ అనంతరం బాబా విగ్రహాన్ని అలంకరించి భక్తులకు సర్వ దర్శనం



చేయించారు. షిరిడినాధుని మంగళరూపాని ్న దర్శించుకొని భక్తులు జై సాయిరాం అంటూ ముకుళిత హస్తాలతో నినదించారు. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేసారు. దీని కొనసాగింపుగా ఆలయ ప్రాంగణంలో సాయి భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ వేడుకలో కమిటీ ప్రతినిధులు, అర్చకులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## చెకుముకి టెస్టును విజయవంతం చేయాలి

*కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త*

జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండలశాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించనున్న చెకుముకి మండలస్థాయి టెస్టును విజయవంతం చేయాలని జెవివి మండల అధ్యక్ష, కార్యదర్శులు చిర్ర యాకాంతంగౌడ్, బండారు నరేందర్‌లు కోరారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న పాఠశాలల స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహించడం జరిగిందని, అయితే ఈ టెస్టులో ప్రతిభ కనబరిచిన ఆయా పాఠశాలకు చెందిన 8 నుండి 10వ తరగతి విద్యార్థుల్లో ఒక్కొక్క తరగతికి ఒక్కొక్కరి చొప్పున ముగ్గురు విద్యార్థులతో కూడిన బృందాలను మండల స్థాయికి తరలించాలని కోరారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే జెవివి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం జరుగుతున్నదనా ్నరు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తమ విద్యార్థులను





సకాలంలో స్టేషన్ కేసముద్రం హైస్కూల్లో ఈనెల 21న నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టుకు విద్యార్థులను పంపించాలని వారు కోరారు.

## కేసముద్రం నుండి ప్రజాపాలన సభకు

*కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త*



హన్మకొండలో మంగళవారం జరిగిన ఇదిరా మహిళా శక్తి ప్రజాపాలన సభకు కేసముద్రం మండలం నుండి కూడా తరలివెళ్లారు. మండలం నుండి సభకు తరలించేందుకు ఏర్పాటు చేసిన 9 బస్సుల్లో 448 మందిని సభకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిటి ఎర్రయ్య, ఎంపిడిఓ ఉదయశ్రీ, ఎస్ఐ మురళీధర్‌రాజు, ఎపిఎం రాజీర్ పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ స్ఫూర్తితో నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై పోరాడుదాం

*ఎడ్యుకేషన్ కేయు, నవంబర్ 19 ప్రభాతవార్త*

:డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు భవిష్యత్ కార్యాచరణ అనే అంశంపై విద్యార్థుల సదస్సును ఈరోజు కాకతీయ యూనివర్సిటీలోని బాటనీ సెమినార్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షత వహిస్తూ డా. బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు ఫూలే స్ఫూర్తితో నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి) 2020 రద్దుకై పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన డా. యం ఎఫ్ గోపినాథ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటదాస్ గార్లు హాజరై మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల రాకతో ప్రభుత్వ విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందనీ కామన్ స్కూల్ విద్యా విధానం, శాస్త్రీయ విద్య, ఉచిత నిర్బంధ విద్యను ప్రభుత్వం అమలు చెయ్యాలన్నారు. అలాగే విద్యా సంస్థల్లో కుల, మత వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్య ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా డిఎస్ఎ రాష్ట్ర కోకన్వీనర్లు గణేష్, శివలు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులో భాగంగా ఖిస్కిల్ యూనివర్సిటీఖి ఏర్పాటు రద్దుకై ఉద్యమించాలని, ప్రభుత్వ విద్యా రంగ సంస్థలలో మౌలిక వసతుల కల్పనకై ఉద్యమిస్తూ, విద్యా ప్రయివేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సభ్యులు, వివిధ విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఆర్‌టిలకు టైం స్కేలు వర్తింపజేయాలి

*కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త*



ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు (సిఆర్‌టి) మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని సిఆర్‌టిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సోమేశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసగృహంలో కలిసి వినతిపత్రం అందజేసారు. స్కేలు వర్తింపజేయడంతో పాటు ప్రతి నెల క్రమం తప్పకుండా సిఆర్‌టిలకు వేతనాలు చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోషాధికారి బాదావత్ శ్రీను, హరిలాల్, లకావత్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందన

*కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త*



నిర్మల్ జిల్లాలో ఈనెల 8 నుండి మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల్లో విజేతలుగా నిలిచి తృతీయ స్థానం సాధించిన మండలంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఈమేరకు మంగళవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నెట్ బాల్‌లో కాంస్య పథకాలు సాధించిన కె పవిత్ర, పి వర్షిణి, ఆర్ రక్షిత, నందినిలను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినయ్‌కుమార్, షోరెడ్డి, లాల్‌బహదూర్, పిఇటిలు వెంకటేశ్వర్లు, రాంజీ పాల్గొన్నారు.




## గంగారం లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

*గంగారం నవంబర్19ప్రభాతవార్త*



ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా గంగారం ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ 107 వ జయంతి వేడుకలకు గంగారాం మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆమె చిత్ర పటానికి పూలమాల వెసి నివాళులర్పించారు, అనంతరం మండలం లోని మాజీ జడ్ పిటీసీ, ఈసం రామ,మాజీ ఎంపిపి,సువర్ణపక సరోజన జగ్గారావు, మాజీ వైస్ ఎంపిపి, మూడీగా విరభద్రపోతయ్య,లు పాల్గొని పూలమాలలతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ,భారతదేశం తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ నెహ్రూ గారి నుండి అందిపుచుకున్న నాయకత్వం పాటిమతో ఉక్కు మహిళ దేశప్రజలకు మేలు చేసిన ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని కొనియాడారు పేద మహిళల అభ్యున్నతికి ఇందిరమ్మ విశేష కృషి చేశారని గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు,రాదరపు కొమురయ్య,మాజీ సర్పంచులు, సమ్మయ్య,వెంకటలక్ష్మి,వసంత,కార్యకర్తలు రామ , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకలు

*కొత్తగూడ నవంబర్ 19 ప్రభాతవార్త :*




మండల కేంద్రములో ని పార్టీ కార్యాలయం స్థలం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య తో పాటు జిల్లా, మండల నాయకులు ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హనుమకొండలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభకు భారీ ఎత్తున ప్రజలతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి, భానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ,ఇర్ప రాజేశ్వర్ మాజీ సర్పంచ్, గుమ్మడి సమ్మయ్య ఆదర్శ రైతు మండల అధ్యక్షులు, ర్నాజ సారంగం, వెలుదండి వేణు, దేశ్యా, బి సతీష్, జాటోత్ బాలు, ప్రశాంత్, రంజిత్, కృష్ణ, యాకన్న, స్వామి, అజ్మత్ పాషా, యాకుబ్ పాషా, వజ్జ బాలరాజు, బానోత్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఇందిరగాంధీ జయంతి

*గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త*

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, కన్నెబోయిన వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు సమకూర్చుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు రెండు రోజుల్లో సమకూర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మంగళవారం గణపురం మండలంలోని గాంధీనగర్, మైలారం, కరకపల్లి, భూపాలపల్లి మండలంలోని వెలిశాలపల్లి, కమలాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. పాడి క్లీనర్లు, టార్పాలిన్లు ఏర్పాటులో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని మార్కెటింగ్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ప్యాడి క్లీనర్ నేను చూడలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు రోజుల్లో ఏర్పాటు చేయకపోతే మార్కెటింగ్ ఎండికి పిర్యాదు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయని ఎన్ని రోజుల క్రితం ధాన్యం కొనుగోలు తెచ్చారు. నిల్వలు ఎందుకు ఉన్నాయని రైతులు గోనె యాదయ్య, ఉల్లోజి మొగిలిని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల



క్రితం తెచ్చామని తేమ శాతం 17 రాకపోవడం వల్ల నిల్వలు ఉన్నాయని రైతులు తెలిపారు. గన్ని సంచులు కొనుగోలు కేంద్రాల్లో 20 టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని చెప్తే కేవలం 9 మాత్రమే అందుబాటులో ఉంచారని అకాల వర్షాలు వస్తే పరిస్థితి ఏంటని డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం రాసులను పరిశీలించి తేమ శాతాన్ని పరిశీలించారు. ఎఫ్ఏ క్యూ వచ్చిన ధాన్యం నిలువ లేకుండా తక్షణమే ట్యాగ్ చేసిన మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఓపిఎమ్మెస్ చేయడం వల్ల నిధులు సకాలంలో జమ అయ్యేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడి విడిగా ఉండాలని గుర్తించడానికి వీలుగా గన్ని సంచులపై సన్నరకానికి ఎరుపు, దొడ్డు రకానికి ఆకుపచ్చ రంగు గుర్తులు వేయాలని తెలిపారు. ధాన్యం రవాణా చేయు సందర్భంగా ముందస్తు సమాచారం మిల్లర్లకు ఇవ్వాలని సూచించారు. సన్న రకానికి ప్రభుత్వం 500 బోనస్ ఇస్తుందని తెలిపారు. నాణ్యతపై రైతులకు అవగాహన ఉండాలని, నాణ్యతతో రైతులకు అవగాహన ఉండాలని, నాణ్యతతో వచ్చిన ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కమలాపురం కొనుగోలు కేంద్రంలో ప్రయివేటు వ్యక్తులు ధాన్యం రాసులు పోయడం గమనించి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలకు వచ్చిన ధాన్యం మాత్రమే ఉంచాలని, ప్రయివేటు వ్యక్తులకు విక్రయించే ధాన్యం ఉండొద్దని, ఇబ్బందులు వస్తాయని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వాలియా నాయక్, ఆర్డిఒ మంగిలాల్, గణపురం, భూపాలపల్లి తహశీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు, సహకార శాఖ మానిటరింగ్ అధికారి రాజు, సీఈఓలు సురేష్, రవీందర్, కేంద్రం ఇంచార్జి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఫ్రీ లోక్‌అదాలత్

**- సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త :*



నేటినుంచి ఫ్రీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ తెలిపారు. మంగళవారం జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ జనగామ జిల్లా కోర్టు జ్యుడిషియల్ ఆఫీసర్లతో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి.శశి అడిషనల్ జూనియర్స్ జడ్జి కుమారి కె.సందీప తో నేషనల్ లోక్ అదాలత్ డిసెంబరు 14న జరగబోయే లోక్ అదాలత్‌కు సంబంధించి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. డిసెంబరు 14న జరగబోయే నేషనల్ లోకల్ పురస్కరించుకొని నేటి (20న బుధవారం) నుంచి ప్రతి రోజు ఫ్రీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సామరస్యంగా పరిష్కరించుకోదగిన కేసులు రాజీపడదగిన చెక్‌బౌన్స్, క్రిమినల్, సివిల్, వివాహ కుటుంబ తగాదా కేసులు, మోటారు వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర కేసులను కూడా పరిష్కరించుకోవాలని తెలియచేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ప్రజలు ఏమైనా రాజీపడాల్సి న కేసులు ఉంటే నేటినుంచి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకొని రావాలని తెలియచేశారు.

# జీడికల్‌లో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లింగాలఘణపురం మండలంలోని జీడికల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. మంగళవారం మండలంలోని జీడికల్‌లో ఈనెల 19, 20, 21 తేదీలలో సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కలెక్టర్‌సందర్శించి స్వామివారి ఎదుర్కోలు సందర్భంగా అక్కడ నిర్వహించిన పలు కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తూ గుట్టపై



ఉన్న గుండంను స్వామివారి కళ్యాణం కొరకు చేపట్టిన ఏర్పాట్లను, భక్తులకోసం నిర్మించిన చలువ పందిళ్లను తాగునీటి ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాలను, లైటింగ్ ఏర్పాట్లను, రహదారి మరమ్మతులను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తులకు తగు సౌకర్యాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీన స్వామివారి కళ్యాణ మహోత్సవం, 21వ తేదీన రథోత్సవం ఉంటాయని ఆలయ అర్చకులు వివరించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపీరామ్, దేవాలయ ఈవో వంశీ, ఆలయ అర్చకులు వివిధ శాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,నవంబర్19,ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం పంటకోతల సమయం ఉన్నందున నవంబర్ 30వరకు ఎంత ధాన్యం వచ్చే అవకాశం ఉందని దానికి అనుగుణంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ధాన్యం వివరాలను ఓపిఎంఎస్ ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసి రైతులకు 24గంటల్లో నగదు పడేలా చూడాలన్నారు. బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చిన వారికి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టోప్పో, వీరబ్రహ్మచారి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏవో విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటలో కొమ్మకుళ్లు నివారణకై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్19,ప్రభాతవార్త:*



మిర్చి పంటలో కోయానోఫోర కొమ్మ కుళ్ల వ్యాప్తి నివారణకై సస్యరక్షణ చర్యలు చేపట్టా లని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. మంగళ వారం మండలంలోని నడివాడ, రంగశాయిపేట గ్రామాల్లో మిర్చిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ తెగులు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో విస్తరిస్తుందని దీని వలన మొదట గోదుమరంగు నీటి మచ్చలు కొమ్మల బాగాల మీద ఏర్పడి కొమ్మలు, కాండం బాగాలు కుళ్లి వాడిపోతాయన్నారు. దీని నివారణకు అజాక్సిస్ట్రోబిన్+టెబుకోనాజోలు అనే మిశ్రమ మందును 400ఎం.ఎల్/ కాపర్ ఆక్సీక్లోరైడ్, ప్లాంటోమైసిన్‌ను కలిపి వారం వ్యవదిలో తెగులు ఉధృతి తగ్గేవరకు మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. రసం పీల్చే పురుగులను అరికట్టేందుకు ఎకరానికి 20చొప్పున పసుపు రంగు అట్టలను అమర్చుకోవాలని సూచించారు. రైతులు క్రిమిసంహారక, కలుపు మందులను పిచికారి చేసే సమయంలో చేతులకు గ్లౌజులు, మాస్కులు వేసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సిఫారసులను విధిగా పాటించాలని తెలిపారు.

# స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

*మహబూబాబాద్ టౌన్,నవంబర్19,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ ఆదేశానుసారం మంగళవారం మెటర్నల్ చైల్డ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భంలో బిడ్డ ఆరోగ్యంగా ఉన్నాడా, ఏమైనా అంగవైకల్యంతో ఉన్నాడా, లింగసంబంధిత వ్యాధుల గుర్తింపు, జీవకణాలలో కలిగే అసాధరణ మార్పు చికిత్సకై సందర్భాల్లో మాత్రమే స్కానింగ్ మిషన్ ఉపయోగించుకోవాలని సూచించారు. గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమని లింగ నిర్ధారణ చేసినా, వైద్య అధికారి ప్రోత్సహించినా కుటుంబ సభ్యులకు పిసిపిఎన్‌డిటి యాక్ట్ 1994-96నిబంధనల మేరకు కఠిన శిక్షలు వేయడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ చేయబడదని సంబంధిత స్కానింగ్ సెంటర్లలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. చట్టవిరుద్ధమైన అబార్షన్‌లు చేసినట్లైతే అట్టి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటి మాస్‌మీడియా అధికారి కె.ప్రసాద్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు, భద్రాచలం ఎమ్మెల్యేలను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

*బయ్యారం,నవంబర్19,ప్రభాతవార్త:*



బయ్యారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకల అనంతరం బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాల యంలో మంగళవారం చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ జిల్లా నాయకులు భుక్య ప్రవీణ్‌నాయక్, సొసైటి డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, రాసమళ్ల నాగేశ్వర్‌రావు, తమ్మిశెట్టి వెంకటపతిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి సభ కార్యక్రమానికి తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*నెక్కొండ, నవంబర్ 19, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో మంగళవారం ఇందిరా మహిళాశక్తి సభ కార్యక్రమానికి నెక్కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా ఊపి ర్యాలీని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్న కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** వరంగల్‌లో ప్రజా పాలన విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి భారీగా వాహనాలలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్లా బాబు, గూడిపల్లి ధర్మారెడ్డి, సాంబయ్య, చెన్నూరి కిరణ్ రెడ్డి, డ్యాగం శివాజీ, ధంజనాయక్ మహిళలు పార్వతమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు

# బాలబాలికల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

*నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*




బాల బాలికల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సం-నవంబర్ 19, సందర్భంగా నర్సంపేట పట్టణంలోని స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ వారి సహకారంతో స్థానిక విజ్‌డమ్ పాఠశాలలో బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల పైన జరిగే అన్ని రకాల వేధింపులను సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించి బాల బాలికల రక్షణ, సంరక్షణల కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సమాజంలోని బాలబాలికలలో ఎక్కువగా ఆడపిల్లలే ఎక్కువ అన్ని రకాల ముఖ్యంగా లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఆడపిల్లలు నిరంతరం అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల ఏమాత్రం అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్-1098 మరియు పోలీస్-100 టోల్‌ఫ్రీ నంబర్స్‌కి కాల్ చేసి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయులు ఇంతియాజ్ మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

*దుగ్గొండి, నవంబర్ 19, ప్రభాతవార్త*

వరంగల్‌లో ప్రజా పాలన విజయోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న సందర్భంగా దుగ్గొండి మండలం తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, తొగర్రాయి మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతి రెడ్డి, ముద్దునూరు మాజీ సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్‌లను ఎస్సై నిలోజు వెంకటేశ్వర్లు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వాలనుకుంటే ఆక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. వెంటనే వ్యక్తిగత పూజీపైన వదిలిపెట్టారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## -ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం

*నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, మోడీ ఫాసిస్టు విధానాలు విడనాడాలని మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ద్వారకపేట ఏరియా కమిటీ ఎంజెఆర్ గోపికృష్ణ ఇండస్ట్రీలలో రొట్టె శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా మోడెం మల్లేశం పాల్గొని మాట్లాడుతూ అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతం అయిందని, దీనితో ఆర్థిక అసమానతలు పెరిగి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను వారికి ధారధత్తం చేస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కార్ సహకారంతో ఆదాని చట్టాలను ఉల్లంఘించి రకరకాల దందాలను కొనసాగించి వేల కోట్ల ఆస్తులు కూడగట్టుకున్నాడని వివరించారు. మోడీ బడ్జెట్‌లో సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపులు కోత విధించారని దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లయ్య, ఏఐఎఫ్‌టియు న్యూ డివిజన్ అధ్యక్షులు రొట్టె శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, సంఘం నాయకులు దేవేందర్, యాకన్న, రవి, హనుమయ్య, శంకర్, శ్రీనివాస్, యాకన్న, రాజు, సదానందం, అశోక్, మల్లేష్, రమేష్, వెంకన్న, స్వరూప, లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం డివిజన్ అధికార ప్రతినిధిగా గండి లింగయ్య గౌడ్

*నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*



జాతీయ బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధికార ప్రతినిధిగా గండి లింగయ్య గౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోల్తీ సారయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు నీలారపు నరేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు గండు రవిలు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో గండి లింగయ్య గౌడ్ వివిధ విద్యాశాఖలలో ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా పలు ప్రజా సంఘాలలో పని చేసినందుకు గాను ఈ పదవిలో మెరుగైన సేవల కోసం నియమించారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తీ రవి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి సాంబరాతి మల్లేశం తదితరులు నియామకానికి సహకరించారు మరియు బిసి నాయకులు పాల్గొన్నారు.

# జయముఖి ఫార్మసీ కళాశాల విద్యార్థుల ర్యాలీ

*చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*

స్థానిక ముగ్ధంపురంలోని జయముఖి ఫార్మసీ కళాశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ చేపట్టారు. జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి నెక్కొండ రోడ్డు వరకు ర్యాలీని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఫార్మసీ నినాదాలను చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్ వాసుదేవ్ మూర్తి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొవడంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యతను వివరించారు. ర్యాలీలో ఫార్మా డీ, బి ఫార్మ, ఎం ఫార్మా విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు. తదుపరి కళాశాలలో క్విజ్ కాంపిటీషన్‌ని నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందని అధ్యాపకులు అన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*



పట్టణంలో సోమవారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణంలో యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహిత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులుగుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో నాగరాజు-స్వరూప నిఖిల్, అఖిల్, వజ్రమ్మల బంధుమిత్రులు వర్షిత, నాగరాజు, ఎల్లగౌడ్, మంజుల, భానుప్రసాద్, వీరన్న, సావిత్రి, మెదక్, చర్ల యాకయ్యలు, ఆలయ అర్చకులు పూజా విధానంలో అధ్యక్షులు చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీందర్‌గుప్తా, మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినలప్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, శ్రీరాముల కార్తిక్, భరత్, స్వామి, కాట రఘు, స్వామి, రాజంద్రప్రసాద్‌రెడ్డి, బేతం అఖిల్‌స్వామిలతో పాటు ఆలయ గురుస్వాములు, అర్చకులు, దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, మాలాదార స్వాములు హక్తులు పాల్గొన్నారు.

# బాలలకు బాల్యం ఎంతో ముఖ్యమైనది

*నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త*



బాలలకు బాల్యం ఎంతో ముఖ్యమైనదని బాల్యదశలో జీవితానికి సరైన మెట్లు ఎంచుకొని సక్రమ మార్గాల్లో నడిచేందుకు భవిష్యత్తులో ఇంట, బయట గెలిచేందుకు ఉపయోగపడుతుందని మహిళ జేయిల్ సూపరింటెండెంట్ లక్ష్మి శాంతి అన్నారు. నర్సంపేటలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవని ఆశ్రమంలో నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జైలు అధికారి మాట్లాడుతూ ఎవరినో ఆదర్శంగా తీసుకునే కన్నా తమను ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తు దిద్దుకోవాలని తమకు తామే రోల్ మోడల్‌గా ఉండి భవిష్యత్తును చక్కదిద్దుకొని మంచి పౌరులుగా ఎదగాలని బాల్యాన్ని బుగ్గి పాలు చేసుకోకుండా సరైన ప్రణాళికలు రూపొందించుకొని చక్కటి జీవితాన్ని పొందాలని సూచించారు. మార్కులు మాత్రమే కాకుండా భవిష్యత్తుకు క్యారెక్టర్ కూడా ముఖ్యమని క్యారెక్టర్‌తో పాటుగా చదువులో రాణించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి మాజీ చైర్ పర్సన్ కేయు పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కే అనిత రెడ్డి, డాన్ బాస్కో డైరెక్టర్ థామస్ కోసి, సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు, డాక్టర్ పరికి సుధాకర్, మాజీ సభ్యులు కొండ మంజుల, డాన్ బాస్కో జీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ కుమార్, మాతృభూమి సంస్థ నిర్వాహకులు డాక్టర్ మోహన్ రావు, వినోద, కుసుమ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 19, ప్రభాతవార్త*



మండల ంలోని మందపల్లి గ్రామానికి చెందిన రైతు గోవర్ధన్ ఇటీవల విద్యుత్‌షాక్‌తో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మంగళ వారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల గోవర్ధన్ మృతిచెందారన్నారు. రైతు తన స్వంత బావి వద్ద కరెంట్ సరిగా రాకపోవడం వలన స్ట్రాటర్‌ను చూస్తుండగా విద్యుత్ ఆనుకొని అక్కడికక్కడే మరణించడం జరిగిందన్నారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ పరామర్శలో మండల ప్రధాన కార్యదర్శి లడే మోహన్ రావు, గ్రామ అధ్యక్షుడు రాగుసాల భుజంగరావు, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, ఆనందరావు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నెక్కొండ, నవంబర్ 19, ప్రభాతవార్త



వరంగల్ మరియు హన్మకొండ జిల్లాలకు ప్రజా పాలన విజయోత్సవ సభకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినయ పూర్వకంగా శాంతి యుతంగా వినతి పత్రం ఇవ్వడానికి వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా ఫోరం నుండి నెక్కొండ సర్పంచ్‌లకు పిలుపునిచ్చిన మేరకు నెక్కొండ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ సర్పంచ్ మాదాసు రవి వెంకటాపురం సర్పంచ్ గాదుదుల కుమారస్వామి, గొల్లపల్లి సర్పంచ్ విజయ వెంకన్నను అర్ధరాత్రి పోలీసులు ఇంటి ముందుట ప్రత్యక్షమై అక్రమ అరెస్టులను చేసి నెక్కొండ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అక్కడ నుండి నర్సంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించిన తీరు మమ్మల్ని ఒక దొంగలాగ వ్యవహరిస్తున్న తీరులాగా అనిపించింది అని చాలా బాధాకరం.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలో పర్యటన సందర్భంగా సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులపై ముఖ్యమంత్రిని అడ్డకుంటారనే నేపంతో ముందస్తు అరెస్టు చేయడం ఇది హేయమైన పిరికి పంద చర్యగా భావిస్తున్నామని అన్నారు.

## పొదుపు చేయడం అలవార్చుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 19, ప్రభాతవార్త



నెలలో సంపాదించిన సంపదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చునని చైతన్య పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల ఈశ్వర్ రెడ్డి అన్నారు.మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం చైతన్య పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మాచర్ల వెంకటేశ్వర్లు మృతి చెందారు.మృతుని భార్య మాచర్ల సరోజనకు ఇన్సూరెన్స్ బోనస్ పొదుపు మొత్తం 87వేల 479 రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పురుషుడు పొదుపు చేయడం అలవార్చుకోవాలన్నారు.ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర వెళ్లి అప్పులు తీసుకోకుండా పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కందకట్ల మదన్‌మోహన్, డైరెక్టర్ ఈదుల గణపతి, కూచన రాజేందర్, నల్లగొండ కోటి, తౌడరపు కొమురెల్లి, మామునూరి విఘ్నేశ్వర్, ఎస్కే షరీఫ్, గణకుడు దండు కరుణకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావు పేట మండల కేంద్రంలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షు డు నన్నెబోయిన రమేష్ బాబాయ్ నన్నెబోయిన చిన్న భిక్షపతి(55) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా మంగళవారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించారు.తొలుత భిక్షపతి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల నాయకులు కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, రాధారపు ప్రతాప్ రెడ్డి, తోట రాము, మెంతుల రమేష్, ననుమాస కర్ణాకర్, మాచర్ల ఎల్లగౌడ్, కేతిడి కృష్ణరెడ్డి, సూత్రపు సుధాకర్, లక్కా రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

కురవి,నవంబర్19,ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను మండలంలోని నేరడ గ్రామపార్టీ అధ్యక్షుడు, కురవి ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ మంగళ వారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె బహుబలి, నజీర్, ధనరాజ్, లింగన్న, శ్రీను, లింగన్న తదితరులు పాల్గొన్నారు. కాగా వరంగల్‌లో జరిగే ప్రజాపాలన విజయోత్సవ సభకు నేరడ గ్రామం నుండి నాయకులతో కలసి కదలివెళ్లారు. వెళ్లిన వారిలో నర్సేడ్ల వెంకటరెడ్డి, చందు నాగన్న, ధనరాజు, నాగేందర్, శ్రీను, రామ్మూర్తి, నరేష్ తదితరులు ఉన్నారు.

## మరిపెడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ,నవంబర్19,ప్రభాతవార్త:



మరిపెడ మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ 3సంవత్సరాలకు నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ పార్కులో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నిక జరుగగా మండల అధ్యక్షునిగా జాటోతు నరేష్, ఉపాధ్యక్షులు బానోత్ రవి, ప్రధాన కార్యదర్శిగా బొడపట్ల లింగన్న, కోశాధికారి రేఖ రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, సీనియర్లు రహీమోద్దీన్, నర్సయ్య, ఎన్నికల కమిటీ సభ్యులు దశరథ, శ్రీకాంత్, మండల సభ్యులు అబి, రమేష్, అర్జున్, మధు, ఉమేష్, సునిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐదే విజయం

మరిపెడ,నవంబర్19,ప్రభాతవార్త:



త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరిపెడ మండలంలో సిపిఐ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీకే ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. రెండు పంటల రైతుభరోసాను వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే విజయోత్సవ సంబరాలు జరుపుకోవాలని హామీలు అమలు చేయకుండానే విజయోత్సవం జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్, వీరేందర్, మల్లపాక, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మించారు.. వాటర్ క్యూరింగ్ మరిచారు

బయ్యారం,నవంబర్19,ప్రభాతవార్త:

మండలంలోని వెంకట్రాంపురం రోడ్డు విస్తరణలో పనుల్లో సదరు కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించట్లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మోరీల నిర్మాణంలో ఇసుక వాడకుండానే డస్ట్‌తో కొన్ని మోరీల నిర్మాణాలు పూర్తిచేసినా నీటితో క్యూరింగ్ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. పనులు నాసిరకంగా ఉండడంతో రాజుల సొమ్ము.. రాళ్ల పాలేనా అనేరీతిలో స్థానికులు చర్చించుకుంటున్నారు. దీనిపై ఆర్ అండ్ బి ఏఈ అనిల్‌ను ఫోన్‌లో వివరణ కోరగా వారు స్పందించలేదు.



## టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

మరిపెడ,నవంబర్19,ప్రభాతవార్త:



మరిపెడ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ ఉద్యమ స్ఫూర్తికి, పోరాట పటిమకు ప్రభావితమై వివిధ సంఘాల నుండి ఉపాధ్యాయులు యుటిఎఫ్‌లో చేరారని తెలిపారు. మండల కమిటీ అధ్యక్షులుగా గుగులోతు లింగానాయక్, ప్రధాన కార్యదర్శిగా చెరుకుపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా నెహ్రూ, కళ్యాణి, కోశాధికారిగా యాకయ్య, కార్యదర్శులుగా మారెడ్డి, దేవులా, మురళీకృష్ణ, ఐలయ్య, ఉప్పలమ్మ, చంద్రశేఖర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శ్యాంబాబు, అకాడమిక్ కన్వీనర్‌లుగా లాల్‌చంద్, నిర్మల, గురుకులాల కమిటీ కన్వీనర్‌లుగా సుభాషిని, భారతి, కేజీబివి కన్వీనర్‌గా జ్యోతి, మోడల్ స్కూల్ కన్వీనర్‌గా నాగార్జున, కల్చరల్ కన్వీనర్‌గా నరేష్, జిల్లా కన్వీనర్లుగా జనార్ధనాచారి, గోవర్ధన్, మంగు, ఎఫ్‌డబ్ల్యు కన్వీనర్‌గా రామకృష్ణలు ఎన్నికైనట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు లింగానాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం టిఎస్ యుటిఎఫ్ మాత్రమే అన్నారు. సంఘం బలోపేతానికి కృషిచేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కురవి,నవంబర్19,ప్రభాతవార్త:



భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం మండలంలోని రాజోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్‌లో జరిగే విజయోత్సవ సభకు కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్‌రెడ్డి, బందెల సంజీవరెడ్డి, దామోదర్, విష్ణువర్ధన్, మల్లారెడ్డి, ప్రసాద్, కొమురయ్య, వెంకన్న, రాములు, వెంకటేష్, ఉపేందర్, ఎల్లయ్య, దేవేందర్, నర్సింహచారి, సాయి, రమేష్, రామ్మూర్తి, కరీం, కనకయ్య, అప్పయ్య, వరదయ్య, కృష్ణ, వెంకటనర్సయ్య, ఉపేందర్, బంగారి, యాకయ్య, దేవ్‌సింగ్, అనిల్, దినేష్, దాసు, వెంకన్న, చంద్రమౌళి యూత్ కార్యకర్తలు నిశాంత్, ప్రకాష్, శ్రీను, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అన్నివర్గాలకు న్యాయం

### -ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు

బయ్యారం,నవంబర్19,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఇల్లందు, భద్రాచలం ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావులు అన్నారు. ఇందిరాగాంధీ 117వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండలకేంద్రంలో స్థానిక ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని అని, గరీబీ హఠావో నినాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బ్యాంకుల జాతీయకరణ లాంటి సహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని వారి సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటపతి , రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు బెరడు తీసిన వ్యక్తిపై కేసు నమోదు

మహబూబాబాద్,నవంబర్19,ప్రభాతవార్త:



మండలంలోని మల్యాల గ్రామంలో వేపచెట్ల బెరడు తీసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కురవి ఎస్సై సతీష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే మల్యాల గ్రామానికి చెందిన గడ్డమీది వీరయ్య 3లక్షల విలువ చేసే సుమారు 40సంవత్సరాల వయస్సు గల 12వేపచెట్ల బెరడును నాలుగు అడుగుల మేర తొలగించి వాటి చావుకు కారకుడు కావడంతో జెవిఆర్ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త అద్దూరి కిరణ్ ఫిర్యాదు మేరకు వీరయ్యపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



గుండెపోటుతో హైదరాబాద్ లో చనిపోయిన బత్తుల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఆదర్శ పద్మశాలి సహకార సంఘం సుభాష్ కాలనీ కమిటీ సభ్యులు వారి కుమారునికి సంఘం తరఫున పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ పద్మశాలి సహకార సంఘం సుభాష్ కాలనీ అధ్యక్షులు కొండ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య గౌరవ అధ్యక్షులు గోరంట్ల విక్రమ్ సేన, ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి ,గుండేటి రమేష్ , కోశాధికారి కూచన కిషన్ ప్రసాద్ కార్యవర్గ సభ్యులు మామిడాల లక్ష్మణ్, బూర్ల రమేష్, కౌట్ల అశోక్ వావిలాల మహేందర్ , సంఘం రవీందర్, సలహాదారులు భీమనాధుని సత్యనారాయ ణ ఎలగొండ రాజేంద్రప్రసాద్ కుసుమ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబూసికి కార్ల్ మార్క్స్ నేషనల్ అవార్డు

### డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్‌చే ప్రధానం

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



బహుజన సాహితి అఖాడమి జాతీయ సంస్థ సీనియర్ కార్మిక నాయకుడు తెలంగాణ, సామాజిక ఉద్య మ కారుడు, జర్నలిస్ట్ ఏబూసి ఆగయ్య కు ప్రపంచ ఆర్థిక, సామజిక, రాజకీయ విప్లవ సిద్ధాంతకర్త, తత్వ వేత్త కార్ల్ మార్క్స్ నేషనల్ అవార్డు కు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం అఖాడమి హైదరాబాద్ కార్యాలయం లో జాతీయ అధ్యక్షులు ఎన్. రాధ కృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని ఏబూసి ఆగయ్య కు అందజేశారు. ప్రతీ ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు కవులు, రచయిత లు, దళిత, శ్రామిక హక్కుల కోసం పని చేస్తున్న వారికి పూలే, అంబేద్కర్, కార్ల్ మార్క్స్, మహనీయుల అవార్డు లకు ఎంపిక చేసి ప్రముఖుల ద్వారా అందజేస్తున్నట్లు రాధాకృష్ణ విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు. ఈ అవార్డు ను డిసెంబర్ 15న ఢిల్లీలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి చే అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 27 రాష్ట్రాలనుంచి 1000మంది వివిధ హోదాలోని ప్రతినిధులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. ఏబూసి ఆగయ్య గత 40సంవత్సరాలు గా విప్లవ, సామాజిక ఉద్యమ కార్యకర్త గా, పాత్రికేయునిగా, సింగరేణి కార్మిక నాయకునిగా ముఖ్య భూమిక పోషిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుని గా కీలకం గా పని చేసారు. సింగరేణి జె ఏ సి కన్వీనర్ గా పనిచేసారు. ఫలితం గా పలు పోలీస్ కేసులు ఎదుర్కోవడమే కాకుండా సింగరేణి ఉద్యోగం నుంచి 2సంవత్సరాల పాటు తొలగించ బడ్డాడని అయన వెల్లడించారు. గుర్తింపు కార్మిక సంఘం కేంద్ర నాయకునిగా, చర్చల ప్రతినిధి గా సింగరేణి కార్మికుల కు పలు హక్కుల సాధనలో భాగస్వామిగా పనిచేసారు. ఆగయ్య కు తత్వ వే టీవీత్త, సోషలిస్టు మార్గ సృష్టి కర్త, సామ్యవాద వ్యవస్థ నిర్మాణ మార్గదర్శి కమ్యూనిస్ట్ సిద్ధాంత రూపకర్త కార్ల్ మార్క్స్ నేషనల్ అవార్డు కు ఎంపిక చేసినట్లు తెలిపారు. అయితే ఏబూసి ఆగయ్య కు 2016 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డు ను అందజేసింది. ఈ సందర్భంగా తనకు కార్ల్ మార్క్స్ జాతీయ అవార్డు కు ఎంపిక చేసిన బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ కు, తాటికొండ ఐలయ్య కు సెలక్షన్ కమిటి సభ్యులకు ఆగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు గోరుకొత్తపల్లిలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త రేగొండ :

గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో నేడు (బుధవారం) కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ వీరభద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం ఏడు గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే లబ్ధిదారులకు సమాచారం అందించామని అన్నారు. లబ్ధిదారులందరూ తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరై చెక్కులు తీసుకోవాలని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి

ప్రభాతవార్త, రేగొండ :



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా జరిగింది . విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొనగా ఉదయం విద్యార్థుల బోధనతో గడిచిపోయింది. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల అనుభవాలను, బోధన యొక్క ప్రాధాన్యతను గుర్తించి, ఉపాధ్యాయ వృత్తిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ హాజరై పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టించి బాగా చదువుకొని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. స్వయం పరిపాలన దినోత్సవం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎడ్ల మోన్య, ఫిజికల్ డైరెక్టర్గా మోటం వినయ్, క్రాఫ్ట్ టీచర్ గా మనోజ్, డ్రాయింగ్ టీచర్గా రావుల ప్రణయ్, అటెండర్ గా ఎల్లావుల సాయి వర్ధన్, అవినాష్, ఉపాధ్యాయులుగా స్నేహలత, చరణ్య శ్రీ, పల్లవి, వర్షిత్, అంజి వర్షిని, శృతి, కావేరి, ధరణి సుధా, రమ, శ్రీహాన్, స్వచ్చీరుమాల వ్యవహరించారు. రంగురంగుల చార్ట్ లతో, ఇంటరాక్టివ్ పానెల్ ను ఉపయోగించి చక్కగా బోధించారు. విద్యార్థి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించడానికి న్యాయ నిర్ణీతలుగా ఉపాధ్యాయులు గీతా , హరిత భాను, విజిత, శారద, సునీత, సంధ్యారాణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి రాజగోపాల్, మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు వైనాల దేవేందర్, రాధాకృష్ణ, రంజాన్, అనసూయ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయం

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రభాతవార్త, రేగొండ :

ఇందిరా గాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఇందిరాగాంధీ ప్రపంచానికి ఆదర్శప్రాయులని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం 107వ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి పై ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్య అతిథులుగా హాజరైన భూపాలపల్లి నియోజవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి ని దగ్గర చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు. ఇందిరమ్మ సేవలు మరువలేమని అన్నారు. ఇందిరమ్మ నడిచిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. లోకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తను పనిచేస్తున్నట్లు గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, ఎంపిటిసి మైస సుమలత భిక్షపతి, అ పట్టెం శంకర్, గడ్డం సుధాకర్, పత్తి తిరుపతి, వడ్డేల రాజు, కోయిల క్రాంతి, ముదురుకోల్ల తరుణ్, మేకల రవికుమార్, మేకల లింగయ్య, కోళ్లపాక సాంబయ్య, జన్ను సురేష్, రాజు, రవీందర్, రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బుగులోని జాతర ఆదాయం

### 12 లక్షల 24 వేలు

ప్రభాతవార్త,రేగొండ :



శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఆదాయం .. 12 లక్షల 24 వేల 34 రూపాయలు వచ్చినట్లు జాతర కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలో తిరుమలగిరి శివారు గుట్టల్లో బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో జాతరలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను దేవాదాయ శాఖ పరిశీలకులు కవిత ఆధ్వర్యంలో లెక్కించారు. ఈనెల 14 నుంచి 18 వరకు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. కాగా భక్తులు హుండీలో వేసిన కానుకలతో పాటు, టిక్కెట్లు, ప్రత్యేక దర్శనం, కేశఖండనం, టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. హుండీలో నోట్ల ద్వారా వచ్చిన ఆదాయం .. ఐదు లక్షల 16 వేల 825, నాణెముల ద్వారా .. 31 వేయి 620 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. మిశ్రమ వెండి 220 గ్రాములు, టికెట్స్ బుకింగ్, ప్రత్యేక దర్శనం ద్వారా .. రెండు లక్షల 73 వేల 200 రూపాయలు, గండ దీపం ద్వారా .. 8 వేల 760 రూపాయలు, కేశఖండనం ద్వారా .. 9 వేల 580 రూపాయలు, అర్చన ద్వారా .. 15 వేల 550, ట్రై బజార్ ద్వారా .. 18 వేలు, టెండర్ల ద్వారా .. 3 లక్షల 50 వేల 500 రూపాయల ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తెలిపారు. మొత్తం జాతర ఆదాయం .. 12 లక్షల 24 వేల 34 రూపాయల వచ్చిందని, గత సంవత్సరం కన్నా .. రెండు లక్షల 46 వేల రూపాయల ఆదాయం అధికంగా వచ్చిందని ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, ధర్మకర్తలు, ఆలయ అర్చకులు, సేవా సమితి సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు దళారుల నమ్మి మోసపోవద్దు

### సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్హర్ రావు, ప్రభాతవార్త

మండలం లోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తాడిచేర్ల, పెద్దతుండ్ల,ఆడువలపల్లి గ్రామలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని పి ఎ సి స్ చైర్మన్ ఇప్ప మొండయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వార కల్పిస్తుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం అమ్ముకోవద్దని సూచించారు. అదేవిధంగా ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్ధతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయటం జరుగతుంది తెలిపారు. కార్యక్రమం లో పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, డైరెక్టర్స్ వోన్న తిరుపతిరావు, తాజా మాజీ ఎంపీపీ చింతల పల్లి మలహార్ రావు ,తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ , తాజా మాజీ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య ,కొ అప్షన్ మెంబెర్ మెరుగు రాజయ్య ,మండల నాయకులు బానోత్ కిషన్ ,కేసరపు చంద్రయ్య ,గడ్డం క్రాంతి ,బండి స్వామి , మేనం శ్రీనివాస్ పుప్పాల రాజు,ఇనగంటి నాగేశ్వర్ రావు,ఆడువల శ్రీనివాస్, అడువల మహేష్ ,రైతులు, హమాలీలు మరియు పీ ఏ సీ స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తొలి భారత మహిళ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి దేశంలో ఎన్నో భూ సంస్కరణలు తెచ్చి భూములు పంచిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని అన్నారు.అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



దనావత్ శంకర్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బో రెడ్డి మహిపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాల రఘు, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగొని వెంకటేష్, పని గట్ల సుదర్శన్, నాగాయపల్లి శివరాములు, హనుమంతు నాయక్, నరేష్ నాయక్, వల్లెపు రమేష్ ,పసుల సత్యనారాయణ, బీరయ్య ,చంద్రస్, పాముల రాజు, పాల్గొన్నారు

## కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి 33వ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

*ఆలేరు నవంబర్ 19 ప్రభాతవార్త*

కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి 33వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడి పీడలకు వ్యతిరేకంగా భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ ధర్మ విఠల్ రెడ్డి పోరాడాడని అన్నారు ప్రజల కోసమే అనునిత్యం పనిచేశాడని అన్నారు నవంబర్ 21వ తేదీన వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మామిడాల



సోమయ్య గడ్డం నాగరాజు మామిడాల బాల మల్లేష్ నమిలి ఐలయ్య మామిడాల ప్రవీణ్ గంధ మల్ల బలరాం ఎర్రంబెల్లి ఐలయ్య కూల క్రాంతి మామిడాల మహేష్ నమిలి భాస్కర్ మలగసాయి మామిడాల భానుచందర్ ధర్మ నాని తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ పెట్రోల్ బంకులో సౌకర్యాలు కరువు

*ఆలేరు నవంబర్ 19 ప్రభాతవార్త*

ఆలేరు మండలం శారాజుపేట గ్రామ పరిధిలోని ఇండియన్ పెట్రోల్ బంకు (శ్రీ వెంకటే శ్వర ఫీలింగ్ కే ఎస్ కే ) లో సౌకర్యాలు లేకపోవడం తో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. టైర్లలో గాలిని నింపే మిషన్, బాత్ రూము లు, పరిసరాల నిర్వహణ నిబంధనల ప్రకారం లేకుండా పోయాయి. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతూ వసతులు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ పెట్రోల్ బంక్ యాజమాన్యం స్పందించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత రి ఫీలింగ్ సెంటర్ లో




వసతులు ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంగళవారం ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మెను పరదర్శికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని వినతి

*తుర్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త*

బస్వాపురం రిజర్వాయర్ లో ముంపుకు గురవుతున్న తుర్కపల్లి మండలం రుస్తాపురం రెవెన్యూ పరిధిలో గల చోక్లా తండా, కోక్య తండా, ఫిర్యా తండా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజన బిడ్డలం మాకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు లేవని ,మేము భూమి నమ్ముకొని జీవిస్తున్నామని, మా గిరిజన కుటుంబాల




సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు .ఈ కార్యక్రమంలో మూడు తండాల భూ నిర్వాసితులు పాల్గొన్నారు

## పత్తి పంటలను సందర్శించిన డీఏవో

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూర్ (ఎం) మండలం లోని సర్వేపల్లి గ్రామం లో వరి పత్తి పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వరి కోతల అనంతరం అవశేషాలు కాల్చకుండా ఎస్ఎస్‌పీ 50 కేజీల బ్యాగ్/ ఏసీ కి వేసుకొని కలియదున్నడం మంచిదని వివరించడం అన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరా గాంధీకు ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య ఘననివాళి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. మంగళవారంయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘననిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలు ఏవి

### మంగళవారం వస్తేట్రాఫిక్ జామ్ తో ఎన్నో ఇబ్బందులు

### పసర ఆర్చ్ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు నడవాలంటే అవస్థలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని పసర చౌరస్తా ఆర్చ్ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు,మంగళవారం కూరగాయల మార్కెట్ వలన రోడ్డుపై ప్రజలు నడవాలంటే నానా అవస్థలు పడుతున్నారు. పసర గ్రామం నుండి మేడారం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు మంగళ వారం నాడు రోడ్డుమీద నిర్వహించడం వలన, మహిళలు మంగళవారం నాడు సాయంత్రం నాలుగు గంటల సమయంలో స్కూల్ వ్యాన్లు, లారీలు, అమ్మవారి దర్శనానికి వచ్చి వెళ్లే భక్తుల వాహనాల రాకపోకలతో మహిళలు కూరగాయలు కొనే పరిస్థితి లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాకపోకలకు ప్రజలకు ఎన్నో అంత ్రాయాలు ఎదురవుతున్నాయి. ప్రతి మంగళవారం వస్తే సాయంత్రం వేళ ప్రజలు కూరగాయలం కోనాలన్న ఇటు మేడారం నుండి వచ్చే పోయే భక్తులు వారి వాహనాలు వెళ్లాలన్నా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుద్దో అని బిక్కుబిక్కు నా ప్రయాణికులు పాదచారులు వారి గమ్యాలకు భయానికి గురవుతూ వెళుతున్నారు. రామాలయ గుడి సమీపము నుంచి,ఇదే విషయం పై అధికారులు షాప్ యజమానులకు పరిపరి విధములుగా ట్రాఫిక్ జామ్ జరగకుండా, ఇరువైపులా ఉన్న షాప్ యజమానులకు అవగాహన కల్పించిన, తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించిన ఇరువైపులా ఉన్న దుకాణ యజమానులు పెడచెవున పెట్టడం వలన ముందు ముందు ఎలాంటి అవరోధం జరగకుండా చూడడానికి తగు జాగ్రత్తలు చేస్తున్నా గానీ దుకాణదారులు పెడచెవున పెడుతూ ఎవరికి ఏమైతే మాకేం లే అనుకొని ఉండటం వలన ఇరువైపులా వెళుతున్న ప్రజలు పాదచారులు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రోడ్డుకు దగ్గరగా ఇండ్ల మధ్యలే ఉన్న మద్యం షాపుల వలన సాయంత్రం అయితే స్త్రీలు వారి ఇండ్లకు చేరుకోవాలన్న ఆ రోడ్డుపై ఒంటరిగా నడవాలన్నా భయభ్రాంతులకు గురవు అయినా సన్నివేశాలు కూడా ఎన్నో ఉన్నాయని మద్యం ప్రియుల వళ్ళ అల్లరి మూకలవల్ల స్త్రీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఇకనైనా అధికారులు మునుముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రమాదలు జరగకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మేడారం రోడ్డు వైపున వెళుతున్న ప్రజలు భక్తులు కోరుకుంటున్నారు.

## అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం బీఆర్ఎస్

*మంగపేట నవంబర్19, ప్రభాతవార్త.*



మంగపేట మండలం నుండి పెద్ద ఎత్తున దళిత బందు లబ్ధిదారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు..వరంగల్ సీ ఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వెళ్తుంటే మంగళవారం మంగపేట పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయటం సరైంది కాదని దళిత బందు లబ్ధి దారులు, బీఆర్ఎస్ నాయకులు వెళుతుంటే అరెస్టులు చేశారని దీన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈరోజు వరంగల్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్బంగా, ఈరోజు మంగపేట మండలం పోలీస్ స్టేషన్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,, నిమ్మగడ్డ ప్రవీణ్ , బియ్యని శ్రీను, రాజమల్ల సుకుమార్ , పూజారి సతీష్ లను ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ మాట్లాడుతు ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు అన్నారు, ప్రశ్నించిన వారిని ముందస్తు అరెస్టు చేయడం సరికాదని అన్నారు.